అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన్ వారి
తామరమణ్ణదునే
వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

ఆంధ్రపత్రిక

300513

అన్ని నొప్పులకు
అమృతాంజనము
60 సంవత్సరముల
సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

THE ANDHRA PATRIKA MADRAS సంపుటం 42. సంచిక 9 FOUNDER DESOLHARAKA K. NAGESWARA RAO శనివారం 9-4-1955 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా

ధాన్యం ధరల తగ్గుదల కారణంగా ఆంధ్రలో రైతుల దుస్థితి

మియాతో విదేశీ సైనిక స్థావరాలు ఉండరాదు

ఆసియామహాసభలో జపాన్ ప్రతినిధి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: 'నేడిక్కడ కొనసాగిన ఆసియా దేశాల మహాసభలో ఏరిష్కారానికి అందికుండా, జటిలంగా తయారైన దూరప్రాచ్య వ్యవహారాలపై గిట్టిగా చర్చ జరిగింది. వివిధ దేశాల ప్రతినిధులు అనేక సమస్యలపై ఏకీభవించారు.

జపాన్ ముఖ్యప్రతినిధి ఇచియా కూత్సూకూటార్ మాటాడుతూ ఆసియాలో అటం హైడ్రోజన్ బాంబును పూర్తిగా నిషేధించాలన్నారు. అలా చేయకపోవడం ఆసియావాసుల స్థానానికి భంగం చేయడమే అవుతుంది. ఆసియాలో విదేశీయులు నెలకొల్పిన సైనికస్థావరాలు అన్నిటినీ అస్త్రశస్త్రాలతో ఇక్కడనుండి తొలగించాలి. అని ఆయన అన్నారు:

[illegible] జపానులో అమెరికా 7 వం[illegible] స్థావరాలు నెలకొల్పింది. ఒకే [illegible] స్థావరం చేసుకుంది [illegible] ఇండో[illegible] పూర్తిగా వాడుకో[illegible] అని ఆయన అన్నారు.

[illegible] తాపాలూ, [illegible] రిచ్చగొట్టుకుని అస్త్ర[illegible] పనికిమాలిన అస్త్ర[illegible] ప్రదర్శనం చేయకూడదు. [illegible] ప్రతినిధి [illegible] కౌంటీం

[illegible] ఫార్మోజాలు

[illegible] వ్యవహారం పరిష్కరించే [illegible] రాజ్యాలలో కూడిన అంతర్జాతీయ సమావేశం ఒకటి ప్రభుత్వాలలో జరగాలని చైనా లోగడ [illegible] ప్రతిపాదనను చైనా ముఖ్య ప్రతినిధి కోహెన్ (చైనా జాతీయ కాంగ్రెస్ స్థాయీ సంఘ ఉపాధ్యక్షుడు) ఇవాళ ఇక్కడ తిరిగి ప్రస్తావించారు. ఈదశి దేశ సమావేశంలో అమెరికా బ్రిటన్, ఫ్రాన్సు, చైనా, రష్యా, ఇండియా, బర్మా, పాకిస్తాన్ ఇండోనేషియా సింహళాలు పాల్గొనాలని ఆయన విశదపరిచారు. ఈకొరియా సమస్య పరిష్కారంపట్ల తమకుగల బాంధవ్య నిదర్శనంగా తిరిగి ప్రస్తావన చేస్తున్నామని చైనా ప్రతినిధి అన్నారు.

దూర ప్రాచ్యంలో మరొక క్లిష్ట సమస్యగా తయారైన ఫార్మోజా వ్యవహారం ప్రస్తావిస్తూ "లాండ్ ఫ్రీడం" అమెరికాలో అంతర్భాగమైనట్లే, ఫార్మోజా చైనాలో భాగమని ఆయన చైనా వైఖరిని పునరుద్ఘాటించారు.

ఆసియాలో నేటి ఉద్రిక్త పరిస్థితులను అంతం చేయాలంటే ఈక్రింది కార్యాలు ఆచరణలోకి రావడం అవసరమని కోహెన్ చెప్పారు. అని సమతత్వ సిద్ధాంతాన్ని పూర్తిగా బరపరిచి గౌరవించడం, అణ్వస్త్రాలను నిరోధించడం ఫార్మోజా మొదలైన దీవుల నుండి విదేశీయ సేనలు ఉపసంహరించుకుడడం, జెనీవా ఒప్పందాన్ని సమర్థవంతంగా అమలు జరిపి ఉత్తర దక్షిణ వియత్నాంలను ఐక్యం చేయడం, అలాగే రెండు కొరియాలను ఐక్యం చేయడం, ఆసియాకు వర్తించే సైనిక ఒప్పందాన్నిటినీ

(5 వ పేజీ చూడుడు)

కలకత్తా మెయిలు

కొద్దిలో ప్రమాదం తప్పిన ఉదంతం

గుంటూరు, ఏప్రిల్ 8: మద్రాసు-కలకత్తా మెయిలులో ప్రయాణం చేస్తున్న 200 మంది ప్రయాణీకులు కొద్దిలో ఘోరవిపత్తునుంచి బయటపడారు. ప్రమాదం సంభవించనున్న సమయంలో, ప్రయాణీకులు జాగ్రత్తపడి అలారంగొలుసు లాగి బండి నిలిచిపోయేటట్లు చేయడంవల్ల ప్రమాదం తప్పిందట.

అదే మెయిలో ప్రయాణం చేసి వచ్చిన మెయిలుపత్రిక గుంటూరు విలేఖరి శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి ద్వారా పై సంఘటన గురించి యీ దిగువ సమాచారం తెలిసింది.

మెయిలు గూడూరు బిట్రగుంట స్టేషన్ మధ్యన ఉన్న వెంకటాదలం స్టేషన్ను దాటిన కొంచి నిముషాలలో, ఒక బోగిచక్రాలవిద్ద నున్న స్ప్రింగు విరిగిపోయి పెద్ద మోత రాసాగిందట. వెంటనే ఆ బోగీలో ఉన్న ప్రయాణీకులు అలారంగొలుసు లాగి బండిని నిలిపివేశారు. రైల్వేఅధికారులు ఆ బోగీని అరిఖీ చేయగా చక్రాలవద్ద ఒక స్ప్రింగు విరిగిపోయినట్లు కనిపించింది.

బండిని తిరిగి వెంకటాదలం స్టేషనకు తీసుకొనిపోయి, ఆ బోగిని అక్కడ ఆపివేసి, ప్రయాణీకులను మరొక పెట్టెలో ఎక్కించారు.

మెకానిక్ తో ఈ ప్రమాదం తప్పించినందుకు, ఆ పెట్టెలోని ప్రయాణీకులను, మిగతా పెట్టెలలోని వారు చాలా ప్రశంసించారు. ఈ సంఘటన కొంతంగా, మెయిలు 2½ గంటలు ఆలస్యంగా నడుస్తోంది.

(స్వ. వి.)

కేంద్రప్రభుత్వానికి తమ అభ్యర్థనపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి వివరణ

నిలవలు విడుదలచేస్తే పరిస్థితి మరీ విషమిస్తుందని స్పష్టీకరణ: రైతులవద్ద మిగులు ధాన్యం కొనుగోలుకై ధనసహాయం కావాలని విజ్ఞప్తి

[ఆంధ్ర పత్రిక విలేఖరి]

కర్నూలు, ఏప్రిల్ 8: కేంద్రప్రభుత్వంవద్ద నిల్వ ఉన్న పాతి బియ్యం, ఆంధ్ర దేశంలో అమ్మకానికి విడుదల చేస్తే, అసలే ధరలు తిగ్గడంవల్ల, దుర్భరంగా ఉన్న వ్యవసాయదారుల స్థితి మరీ దుర్భరమవుతుందని, అథవా పాతి బియ్యం అమ్మకానికి విడుదల చేయడం తప్పనిసరియైతే, కనీసం అమెరకు, రైతులవద్దనుంచి కొత్త బియ్యం ఖరీదు చేయాలని, తను, కేంద్రప్రభుత్వానికి చెప్పినట్లు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ నీరుకొండ రామారావుగారు నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు

రైతులవద్దనుంచి, ధాన్యం బియ్యం నిల్వలనూ, వాయిదాలమీద కొనడానికి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ధనసహాయం చేయాలని, ధరలు బాగా పడిపోయేకాలంలో రైతులకు రక్షణ యిచ్చేందుకు, రాష్ట్రంమొత్తం మీద మిగులుఉండగల దనుకొన్న 5 లక్షల టన్నుల ధాన్యం తీసుకొనుటకు తొడ్పడాలని కేంద్రాన్ని అర్థించినట్లు వ్యవసాయ మంత్రి రామారావు చెప్పారు.

రామారావుగారు ఢిల్లీలో జరిగిన జాతీయ రైతాంగమహాసభలో పాల్గొనాలి యివాళే యిక్కడికి వచ్చారు.

వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెడరేషన్ను త్వరలో స్థాపించాలని ఆ మహాసభ శిఫార్సు చేసినట్లు రామారావుగారు తెలియజేశారు.

అధికార పూర్వకంగా ప్రధానపర్యాయంగా జాతీయరైతాంగ మహాసభ జయప్రదంగా జరపడానికి ముఖ్యకారకులు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబురావు దేశముఖ్ అని, దేశం ఆయన కొంతైనా ఋణపడి ఉన్నదని రామారావు గారన్నారు.

ఢిల్లీలో, రాష్ట్రవ్యవసాయమంత్రి రామారావుగారు, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్, రైల్వేలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్ రావు దేశముఖ్ ఆహారశాఖ డిప్యూటీమంత్రి ఎం. వి. కృష్ణప్ప, శ్రీమతి దుర్గాబాయిగారలను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబరును, భారత ఉపాధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ గారలను దర్శించారు. శైశవదశలోఉన్న ఆంధ్రవ్యవసాయ పరిస్థితుల పట్లవారందరూ చాలాసానుభూతి చూపుతున్నారని, ఆ సమస్యల పరిష్కారకృషిలో, ఆంధ్రప్రభుత్వానికి కాయికసహాయపడడానికి సుముఖంగా ఉన్నారని రామారావుగారు చెప్పారు.

రాష్ట్రంలో, మార్కెట్లలో పడిఉన్న బెల్లం, బియ్యం నిల్వలను రవాణా చేసేందుకు ఎక్కువ వాగన్లు కావాలని రైల్వేమంత్రికి చెప్పినట్లు, సాధ్యమైనంత త్వరలో ఎక్కువ వాగన్లను సప్లయి చేసే విషయం తిప్పకుండా ఆలోచిస్తామని రైల్వేమంత్రి వాగ్దానం చేసినట్లు చెప్పారు.

ధరలు పడిపోవడం మూలంగా రాష్ట్రంలో వ్యవసాయదారు లెదుర్కొంటున్న తీవ్రపరిస్థితిని, కేంద్రప్రభుత్వానికి ఎరుగపరచానని తెలియజేశారు. కంట్రోళ్లు అమలులోకి రాకపూర్వం, కంట్రోళు అమలులోఉన్న కాలంలో కంట్రోళ్లు రద్దైన ప్రస్తుత సమయంలో రైతులపరిస్థితి సమీక్షించేసరికి, ఇప్పుడు ధాన్యంధరలు రైతులకు గిట్టుబాటు కానంతగా తగ్గిపోతున్నవని అన్నారు: "ఆంధ్రరాష్ట్రంలో అర్థికసుస్థితి కేవలం వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నది. వ్యవసాయదారులు పండించే వాటిలో పెద్దపంట వరిపంటే అవడం మూలంగా, జనం ఎక్కువభాగానికి, మిగులు ఆదాయం వరిపంట మీద నే వస్తుంది. కొబట్టి వరిపంట పండించే రైతులస్థితి బాగుంటే, రాష్ట్రంమొత్తం మీద ప్రజల ఆర్థికజీవితంబాగుంటుంది. కొబట్టి వరిపంట పండించేరైతుల బాగుపడుటపైనే ప్రజల జీవనస్థితి బాగుపడుటలు ఆధారపడివుంటుంది. ఇప్పుడు ధరలు పడిపోతుండడంవల్ల. వ్యవసాయదారులలో అన్నితిరగతులవారు బాగా దెబ్బతింటున్నారు. వారి సంఘజీవితి స్థిరత్వానికి ముప్పుఘటిల్లుతున్నది. ఇలాంటి పరిస్థితిలో కేంద్రప్రభుత్వం తమవద్ద నిల్వవున్న పాతిబియ్యమును అమ్మకానికి, యీ రాష్ట్రంలో విడుదలచేసే, రైతుల పరిస్థితి యెంతో అధ్వాన్నంగా తయారవుతుందో వేరే చెప్పనవసరంలేదు. రైతులకు పాధ్యమైనంతి తిప్పుకు పడ్డికి అప్పులిచ్చి, పరపతి సౌకర్యాలు ఎక్కువ చేయడం అవసరం ఆంధ్రరాష్ట్రంలో ధరలు మరి కూలిపోయేట్లుగా ఉంటే, ప్రభుత్వం కొలూకు నిల్వ బియ్యం విడుదల చేయదలచకపోతే కేంద్రప్రభుత్వంలో, యిందుకు సంబంధించిన మంత్రులు అన్నారు. అలా, నిల్వబియ్యం విడుదలచేసే రానున్ని దుష్ఫలితాలు లేనంటివో వారికి తెలుసు. ఈ విషయం కొంచెం ఆలోచిస్తూ వ్యవహరిస్తామని వారు వాగ్దానం చేశారు" అని మంత్రి రామారావుగారు చెప్పారు.

ధరలు తిగ్గడంవల్ల రైతులు బాగా అవస్థలు పడుతున్నారు. పట్టణవాసులు కొంత పాసుధూతి చూపుతూ, ధరల సమస్య పరిష్కారం విషయంలోనూ రాష్ట్ర ఆర్థిక స్థితిని సుస్థిరం చేయడంలోనూ సహకరించాలి అని పట్టణాల ప్రజలకు మంత్రిగారు విజ్ఞప్తి చేశారు.

మైకాధర తగ్గుదల కారణాలు

భారత పరిశ్రమల విధానంపై లోక్‌సభలో విమర్శ: పద్దుపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: భారత వాణిజ్య, పరిశ్రమల శాఖా తాలూకు బడ్జెటు పద్దులను గూర్చి లోక్ సభలో నేడు చర్చ ప్రారంభమైంది గాని, పూర్తికాలేదు. ఈపద్దులు మొత్తం 82 కోట్ల 6 లక్షలదాకా వున్నాయి.

ఈపద్దులను గూర్చి జరిగిన చర్చలో శ్రీ తుపార ఘటర్జీ (కమ్యూ) మాట్లాడుతూ 1951 నుంచి పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నాయని విమర్శించారు. ప్రస్తుతం పరిశ్రమల విధానాన్ని విమర్శిస్తూ, ఇందు మూలంగా చిన్న పరిశ్రమలు దెబ్బతింటున్నాయన్నారు. వారిపరిశ్రమను క్రమబద్ధంచేస్తూ వున్నందువల్ల ఆ పరిశ్రమలో నిరుద్యోగం ప్రబలుతున్నదన్నారు.

శ్రీ వాగేశ్వర ప్రసాద్ సిన్హా మైకాగనులను గురించి, ధరలను గురించి మాట్లాడాడు. విదేశీ మార్కెట్లలో ఈ మైకా ధరలు తేలుతూ వుండేం, ఆ మార్కెట్లు ఈధరలను తేలుస్తూ వుండటం కష్టంగా వున్నదన్నారు కొంతమంది విదేశీ వ్యాపారస్థులు అయిన కాడికి మైకాను కొన్ని సంవత్సరాలుగా నిల్వవోసి, ఇప్పుడు విడుదల చేయడంవల్ల మైకాధర తిగ్గిపోతున్నట్లు గూడా ఆయన పేర్కొన్నారు ప్రభుత్వంవారు మైకా పరిశీలన సంఘం వారి నివేదికను పరిశీలించ వలసిందని, కన్‌సెన్‌మెంటు పద్ధతిని అనుసరించి మైకాను ఎగుమతిచేసే పద్ధతికి స్వస్తి చెప్పవలసిందని గూడా [illegible] ఈ సందర్భంలో కోరారు.

కుటీర పరిశ్రమలపట్ల ప్రభుత్వం మాపిస్తున్న సవతితల్లి ప్రేమను శ్రీ మోహన్‌లాల్ సాక్సేనా ఖండించారు. జపానులో సైకిల్ పార్టులను కుటీర పరిశ్రమల్లో తయారుచేస్తారు. మనం గూడా అట్లా ఎందుకు చేయరాదు అని ఆయన ప్రశ్నించారు. అంతేగాక కుటీర పరిశ్రమలకు వేరే ఒక మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గూడా శ్రీ సాక్సేనా కోరారు.

ప్రభుత్వం చేతేతవారిని పరిగ్గా చూట్టంలేదని శ్రీ ఏ. ఇబ్రహీం విమర్శించారు. అట్లు వారినిపరిగ్గా చూడకపోతే, వారు ప్రభుత్వాన్ని బలపరచరు అని గూడా ఆయన హెచ్చరించారు.

గృహపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి

మంత్రి లచ్చన్నగారికి విజ్ఞప్తి

విశాఖపట్టణం, ఏప్రిల్ 6: కుటీర పరిశ్రమలకు కూడా వ్యవసాయాధారాలకు సప్లయిచేసే రేట్లకే విద్యుచ్ఛక్తిని సప్లయి చేయించ వలసినదిగానూ, విద్యుచ్ఛక్తి సప్లయి చేయించుకొనేవారు కనీసం సంవత్సరం విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకొంటామనే హామీ యివ్వాలన్న మరతును ఎత్తి వేయించవలసినదిగానూ ప్రభుత్వాన్ని అర్థిస్తూ విశాఖపాటుల తిరుపుల మంత్రి గొతు లచ్చన్న గారికొక విజ్ఞప్తిసమర్పించారు.

శాస్త్రీయ పద్ధతులలో నిర్వహింపబడుతున్న కుటీర పరిశ్రమలకు యూనిట్‌కు 0-1-6 చొప్పున విద్యుచ్ఛక్తి సప్లయి చేయించవలసిందిగా ఆ విజ్ఞప్తిలో అర్థిస్తూ ఇంతవరకు చాకా అమలులోవున్న రేట్లను మార్చడంవల్ల గృహపరిశ్రమలను నడిపే వారు ఎదుర్కోవలసిన ఇబ్బందులుకూడా ఆ విజ్ఞప్తిలో వివరించవడినది.

హైడ్రోజన్ బాంబు ఉత్పత్తి నిరయానికి బ్రిటిష్ స్త్రీల నిరసన

లండన్, ఏప్రిల్ 7: హైడ్రోజన్ బాంబును ఉత్పత్తి చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం చేసుకున్న నిర్ణయానికి అంతర్జాతీయ శాంతి స్వచ్ఛందసేవా సంఘం బ్రిటిషుశాఖ అతీవ్రంగా నిరసించింది. గత వారాంతంలో జరిగిన ఈ సంఘ సమావేశంలో, అంతర్జాతీయ వైరుధ్యాలను పదిలపరిచే నిమిత్తం బ్రిటిషు ప్రభుత్వం ఈ-కింది చర్యలు తీసుకోవాలని తీర్మానించబడ్డది.

(1) విశ్వరాజ్య సమితిలో కూడ, భద్రతామండలిలోనూ సభ్యత్వానికి స్థానం ఇవ్వాలి. (2) సంపూర్ణ ఆయుధ విసర్జనకు సమగ్రపథకాన్ని అంతర్జాతీయ ఆయుధాల తిగ్గింపు సంఘానికి ప్రతిపాదించాలి. (3) విదేశాల్లో బ్రిటిషు సాయుధ బాధ్యతలను తగ్గించుకు నేట్లుగా, నిర్బంధసైన్య సేవను రద్దుచేసేట్లుగా విదేశాంగ విధానాన్ని సవరించుకోవాలి. (4) హైడ్రోజన్ బాంబులను, అణ్వస్త్రాలను బ్రిటన్ తరిమివేయాలి. (5) బ్రిటన్‌లో ఉన్న విదేశీ బలాలనూ, పంపివేయాలి. విదేశాలకు యిచ్చిన స్థావరాలను తీసుకోవాలి.

లండన్‌లో భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ యీ సభలో మాట్లాడుతూ, ప్రభుత్వ విధాన నిర్ణయంలో స్త్రీలు ఎక్కువ ప్రధాన భూమికను నిర్వహించాలని ఉద్బోధించారు.

353 కొట్ల డాలర్ల విదేశీ సహాయం

అమెరికా అధ్యక్షుని సంకల్పం

వాషింగన్, ఏప్రిల్ 7: అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ వాదాపు 8580 మిలియన్‌ల డాలర్ల సహాయాన్ని వివిధ దేశాలకు చెయ్యాలని యోచన చేస్తున్నట్లు ఆయన ప్రభుత్వోద్యోగులు పేర్కొంటున్నారు. ఇందులో 60% ధనాన్ని అంటే 118 మిలియన్ల డాలర్లను ఆసియా దేశాల కోసం వినియోగించాలని ఆయన ఆశిస్తున్నట్లు గూడా వీరు తెలియ జేస్తున్నారు. ఈ పథకాన్ని ఆయన ఏప్రిల్ 15-వ తేదీనాడు కాంగ్రెస్ ముందు ఉంచుతాడని గూడా తెలుస్తున్నది. అనగా ఆసియా ఆఫ్రికా సమావేశం బాండుంగ్ లో ప్రారంభం కావడానికి మూడురోజులు ముందుగా కాంగ్రెస్ ముందు వుంచుతాడు.

ఆసియాలోని కేటాయిస్తున్న మొత్తంలో జపానునుంచి అప్పనిస్తాన్ దాకా ఉన్న దేశాలకు ఆర్థిక సహాయము, సాంకేతిక సహాయముల క్రింద 195 మిలియన్‌ల డాలర్లను ఈయన కేటాయించ దలచుకొన్నాడు. తక్కిన దాన్ని సైనికసహాయాలకు వినియోగిస్తాడని అర్థం అవుతున్నది. ఈ మొత్తం మొత్తాన్ని అమెరికా అధ్యక్షుడు ఆసియా దేశాలమధ్య పంచడానికి, జపాను పరిశ్రమలను బలపరిచి, దాన్ని ప్రబుద్ధమయిన ఎగుమతిదేశంగా సిద్ధంచెయ్యడానికి వినియోగిస్తాడని, జపాను నుంచి భోగ్యపదార్థాలు దొంగుమతి అయ్యేటట్లు మాస్తాడనిగూడా తెలియవస్తున్నది.

ఆసియాలో తన మిత్రదేశాలకు అంటే అమెరికా యుద్ధంలో దిగితే, తాముగూడా దిగదేశాలకు నిరుటికన్న 48% ఎక్కువగా సైనికసహాయాన్ని ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ చెయ్యవలసిందిగా ఈయన కాంగ్రెస్‌ను కోరగలడని గూడా తెలుస్తున్నది. ఆసియాకు పోగా మిగిలిన మొత్తాన్ని ఐరోపా దేశాలమధ్య, లాటిన్ అమెరికా దేశాలమధ్య, మధ్యప్రాచ్య రాజ్యాలమధ్య ఈయన పంచుతాడట. అయితే, ఏయే దేశానికి ఎంత యెంత సహాయం చేసేది మాత్రం యింకా బయటికి రాలేదు.

విజయవాడ రేడియో సాహిత్య గోష్ఠిపై త్వరలో విచారణ

త్వరలో పార్లమెంటరీ కార్యదర్శి రాక

విజయవాడ, ఏప్రిల్ 8: ఉగాదినాడు విజయవాడ రేడియో నిలయంనుంచి ప్రసారమైన సాహిత్యగోష్ఠిపై పత్రికలలో జరుగుచున్న విమర్శలను బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారు గమనించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై సమగ్ర విచారణ చేసే నిమిత్తం బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా వున్న శ్రీ రాజగోపాలన్ వారం రోజుల్లో ఇక్కడికి రానున్నట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇక్కడ విచారణ పూర్తిచేసుకొని పత్రికల వారి అభిప్రాయం తెలుసుకు నేందుకు మద్రాసు వెళ్తే వెళ్ళగలదు.

(స్వ. వి.)

పాలకొల్లు పట్టణ ప్లానింగు స్కీము

తయారు చెయ్యడానికి వ్యవధి పొడిగింపు

కర్నూలు, ఏప్రిల్ 8: పాలకొల్లు పురపాలక సంఘంవారు పట్టణ ప్లానింగు స్కీములను తయారుచేసి ప్రభుత్వానికి దాఖలుచేసే వ్యవధిని 1955 డిసెంబరు 30 వ తేదీవరకూ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది.

బ్యాంకులకు ఆహార ధాన్యాల లైసెన్సులు

మినహాయిస్తూ ఉత్తరువులు

కర్నూలు, ఏప్రిల్ 8: రాష్ట్రంలో పనిచేస్తున్న బ్యాంకులన్నింటికీ ఆంధ్ర ప్రభుత్వం అమలు జరిపిన ఆహారధాన్యాల వాణిజ్యం నియంత్రణ లైసెన్సుల ఉత్తరువుల ప్రకారం పొందవలసిన లైసెన్సులనుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తరువులిచ్చింది. అయితే ఆ ఉత్తరువులలోని 11 వ కాలం ప్రకారం తెలియచెయవలసిన సమాచారమునంతటినీ బ్యాంకులు ప్రభుత్వానికి తెలియచెయ్యాలి. ఆ విధంగా తెలియచేసే మరతుకు లోబడి రాష్ట్రంలోని బ్యాంకులన్నింటికీ ఈ ఉత్తరువుల ప్రకారం లైసెన్సులు పొందవలసిన అవసరం లేదని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

ఆంధ్రలో లారీలపై పన్నుతగ్గింపు

ప్రభుత్వ ఉత్తరువు

కర్నూలు, ఏప్రిల్ 8 ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్యనున్న మార్గాలలో తిరిగే లారీలపై 1955 ఏప్రిల్ మొదటితేదీనుంచి, మద్రాసు రాష్ట్రమోటారుబండ్ల చట్టం ప్రకారం చెల్లించవలసిన పన్నులో మూడింట రెండు వంతులు పన్ను మాత్రమే వసూలుచేయవలసిందిగా సూచిస్తూ ఆంధ్రప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

హైద్రాబాదు కాంగ్రెస్ వర్గాలలో కలతలు

పరిష్కారానికై కార్యదర్శి మాధవన్ నాయర్ రాక: ముఖ్యమంత్రి ప్రభృతులతో చర్చలు

హైదరాబాదు, ఏప్రిల్ 8: హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసులో ఉన్నట్లుగా చెప్పబడుతున్న వైషమ్యాలను గమనించి, వాటిని పూర్తిగా పరిష్కరించే ఉద్దేశ్యంతో కాంగ్రెసు కార్యదర్శి కె. మాధవన్ నాయర్ గారు ఇవాళ ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికివచ్చారు. ఆయన ఇక్కడ రెండురోజులుంటారు.

వచ్చిన ఒక గంటకల్లా ఆయన ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారిని కలుసుకొని 45 నిముషాలసేపు ఏకాంతంగా సంభాషణలు జరిపారు. అటు పిమ్మట ఆయన హోంమంత్రి శ్రీ దిగంబరరావుబిందూ, రెవన్యూమంత్రి కె. వి. రంగారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు జె. వి. నరసింగరావు, ఇంకా కాంగ్రెసు ప్రముఖ నాయకులు జనార్దనరావు దేశాయిగార్లతో కూడ సంప్రతింపులు సాగించారు.

మధ్యాహ్నంగా ఆయన ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు మల్లప్ప కొలూరుగారినీ, నలుగురు మాజీ మంత్రులనూ (బలూరి బసవరాజు, దేవీ సింగ్ చౌహాన్, అన్నారావు గణముఖీ. పూర్వందు గాంధీగారు) ఇంకా పలువురు కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ సభ్యులనూ, ప్రముఖ నాయకులనూ కలుసుకొన్నారు.

వీరందరితో ఈ సంప్రతింపుల ఆధారంగా మాధవన్ నాయరుగారు ఒక నివేదికను తయారు చేసి కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి సమర్పింపనున్నట్లు భావింపబడుతున్నది. రేపురాత్రికి ఆయన ఢిల్లీకి తిరిగి వెళిపోతారు.

ఇటీవల జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షు ఎన్నిక, రాజకీయవర్గాల కథనాన్ని బట్టి, స్వర్గాద్వేషాలను రేకెత్తించింది. కాంగ్రెసు వాదులను రామకృష్ణరావు వర్గమనీ, రంగారెడ్డి వర్గమనీ రెండు సమాంతరవర్గాలుగా విడదీసింది. బహుశీఘ్రంగా జరిగిన అధ్యక్షు పోటీలో రంగారెడ్డిగారి అభ్యర్థియైన నరసింగరావుగారు 7 కోట్ల మార్జినుతో గెలిచారు. కొత్త అధ్యక్షుడు నరసింగరావుగారి కొత్త కార్యవర్గంలో చేరడానికి ముఖ్యమంత్రి రామకృష్ణరావు, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు మల్లప్ప కొలూరుగార్లు నిరాకరించారు.

లెజిస్లేచరు రంగంలోకూడ పరిస్థితి ఆశ్చే సంతోషకరంగా లేదు. లెజిస్లేచరు పార్టీలోకూడ రెండు వర్గాలు బయలుదేరాయి. ఈ నెల 12 వ తేదీ జరగనున్న కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ వార్షికసమావేశంలో రామకృష్ణరావుగారి నాయకత్వాన్ని సవాలు చేసే ప్రయత్నంకూడ జరుగుతున్నట్లు కనబడుతున్నది

నేడే చూడండి

వాహినీ వారి
బంగారు పాప
నిర్మాత-దర్శకుడు-బి.యన్. రెడ్డి
ఇప్పుడు ఆంధ్రదేశమంతటా 4 వ వారం ప్రదర్శన బడుతున్నది

రాష్ట్రాలలో భూసంస్కరణల పరిశీలనకు కాంగ్రెస్ ఉపసంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: మొదటి పంచవర్షప్రణాళికలో చేసిన సూచనల దృష్ట్యా రాష్ట్రాలలో భూసంస్కరణలు ఎంతవరకు సాగింది సమీక్షచేసే నిమిత్తం కాంగ్రెసు కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఇందులో [illegible] గోవిందవల్లభ్ పంత్ మొరార్జీదేశాయి. గుల్జారీలాల్ నందాగార్లు సభ్యులు. ఈ ఉపసంఘం వ్యవసాయ సంస్కరణలను శీఘ్రంగా అమలు జరిపేందుకు [illegible] చేయగలదని భావించబడుతున్నది. కాంగ్రెసు అధికారులనబడే రెండో [illegible] అవసరాలనుబట్టి. సమస్యలను అప్పుడప్పుడు పరిశీలిస్తూ ఉండేందుకు కాంగ్రెసు స్థాయిగల కమిటీ నియమించబడ్డది. సమీప భవిష్యత్తులో తీరమిటీ భూసంస్కరణలు, కమతీకరణలు, సహకార వ్యవసాయం, ఆర్థిక సమానత్వ సాధన మొదలైన సమస్యలను చర్చించడం.

రాజేంద్రలాల్ బిపాయీ
కి, గోడ వుస్సు లీ ధి,
మద్రాసు-1.
వజ్రేశ్వర్, క్రేపు శిల్కు ఎంబ్రాయిడరీ గల చోలీలు, బెంగాలు ప్రింటింగు పీరలు, వార్మడీస్ వీనికి ప్రత్యేకత వహించినవారు.
మీ ఆర్డరు పర్తకము మాత్రమే!

అమ్మకము
ఉత్పుడా-స్వంత వూచీమిదరు.1,000/ల వరకు కేలికి వాయిదాల్లో చెల్లించునట్లు యివ్వబడును. వివరములకు. P. O. Box No 3219 Bombay-3.

అమ్మకము
ఉ శ్రీగారు కో-ఆపరేటివు సోర్సు లిమిటెడ్, భద్రాచలం; ఈ స్టోర్సు తాలూకు పరిధియైన కండిషన్‌లోను, రన్నింగు అర్డరులోను వున్న A. D. E. 1012 1945 మోడల్ ఫోర్డు మోటారు లారీ విక్రయింపబడును. కొనవలసిన వారు తమ టెండరు సీలు కవరులో ఈక్రింది అడ్రస్సుకు 1-5-1955 తేది లోగా అందేలాగున పంపవలయును. ప్రతి టెండరుతో పాటు రు. 50-0-0 డిపాజిట్టు క్రింద పంపవలయును. 8-5-55 తేది పొయింట్రం 4 గంటలకు భద్రాచలంలో స్టోర్సు ఆఫీసు వద్ద టెండరు బాక్సులో వేయబడును. పరిశీలించి తగిన తీరుకు టెండర్లు రిజక్టు చేయుటకు అధికారం వుంచుకొనబడినది. తినికి నిమిత్తం లారీ స్టోర్సు వద్ద సిద్ధముగా వుండును.
H. P 80 క్రేసు 31-8-55 వరకు.
చిరునామా-రాజమండ్రి to ఇచ్ఛాపురం.
రాజమండ్రి to పార్వతీపురం.
తూర్పు గోదావరి జిల్లాలో ఇలా ఏరియా తిప్పి అన్ని రోడ్లున్నవి.
భద్రాచలం } పి. కృష్ణార్జునరావు
30-3-55. } ప్రెసిడెంటు.

అమ్మకము
ఈ క్రింద పేర్కొనబడిన వస్తువులు అమ్మబడును.
1. కాంక్రీట్ మిక్సర్ - Winget లిమిటెడ్ M P "ARMSTRONG" Siddely, Disel Engine
2. లెవెలింగు ఇన్‌స్ట్రుమెంటు (Levelling Instrument)
24 అం "ORR'S" Dumpy.
3. 14 అ. లెవెలింగు స్టాఫ్.
4. సిమెంటు గుళ్ళయిటుకలు - (16" × 8" × 8") తియారుచేయు మిషను
పలయువారు పంపును ఆఫీసులో చూడవచ్చును. తక్కిన వివరములు ఆఫీసులో పొందవచ్చును. టెండర్లు 30-4-55 తేదీ పొయింట్రము 5 గం. లోపుగా తీసుకొనబడును.
కామర్తి లక్ష్మీవెంకట రమణరావు,
ప్రెసిడెంటు,
కొవ్వూరు గృహనిర్మాణ సంఘం.
4-4-55 తేదీ కొవ్వూరు.

టెండరు నోటీసు
మద్రాసు గవర్నమెంటుకు 1955 యేప్రిల్ 1 వ తేదీనుండి 1956 మార్చి 31 వ తేదీ వరకు 1955-56 సం॥ నకు అవసరమైన బట్టలకుట్టి సప్లయి చేయుటకు టెండరు పిలువబడినది.
కవర్లపై "20-4-1955 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడు టైలరింగు టెండరు" - అని వ్రాయబడిన సీలువేసిన కవర్లలో, 1955 యేప్రిల్ 1 వ తేదీ నుండి 1956 మార్చి 31 వ తేదీ వరకు 1 సం॥ర కొలమునకు మద్రాసు ప్రభుత్వమునకు అవసరమైన, వస్త్రములకుట్టి సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి పదరు టెండరు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ మరియు ప్రింటింగు, మింట్ బిల్డింగ్సు, మద్రాసు 1, వారి ఆఫీసు పని దు 20-4-1955 మధ్యాహ్నం 12 గం॥ ల వరకు దాఖలు చేసికొనబడును. అదే దినము మధ్యాహ్నం 3 గంటల మీదట కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగు వారిచే అప్పటికి హాజరుగాగోరు టెండరర్ల సమక్షములో దాఖలైన టెండర్లు తెరువబడును. కొటేషన్ ఇతర వివరముల కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ మింట్ బిల్డింగ్సు, వారి ఆఫీసుకు ఆఫీసు పనిచేయు కాలములో ఉ॥ 11 నుండి మ॥ 4 లోగా వ్రాసి తెలిసికొనవచ్చును.
మద్రాసు, } హెచ్. జి. స్టూర్క్,
కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగు.

ఉత్తమ కవిత: దేశ సౌభాగ్యం

పాఠశాల సాహిత్య సభలో ప్రసంగాలు

రాయలసీమ, ఏప్రిల్ 4: ఇచట నిన్న సాహిత్య సభ శ్రీ గడియారం వంకటశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది. అధ్యక్షులు ప్రసంగిస్తూ దేశ సౌభాగ్యం, ఉజ్వల భవిష్యత్తు ఉత్తమ కవితపై అధారపడి యున్నదన్నారు.

'కన్నీటి చుక్కలు' గ్రంథకర్త విద్వాన్ శ్రీ టి. పాపా పాహెబ్ గారి కవితా ప్రతిభను ప్రశంసించారు. యాడికి హైస్కూలు ఆంధ్రోపాధ్యాయులు శ్రీ గొల్లా పిన్న వాసుదేవ శాస్త్రిగారు దేశ రక్షణకు సాయుధ సైనికులెంత అవసరమో దేశసౌభాగ్యానికి కవులు కూడ అంతే అవసరమన్నారు. శ్రీ భాస్కర లక్ష్మీ నరసింహంగారు వందనము అర్పించారు. శ్రీ పి. సంజీవ రాజుగారు జాతీయ గీతం పాడారు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్, మద్రాసు.
మద్రాసు, యేప్రిల్ 8: ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ 48 వ సాధారణ సర్వసభ్య సమావేశము "ఇండియన్ బ్యాంకు బిల్డింగ్సు", వారు బీచిరోడ్డు, మద్రాసు-1. నందు యేప్రిల్ 9 వ తేదీ శనివారం సాయంత్రం 4-45 గంటలకు జరుగగలదు.

ప్రకటన సంస్థ దశాబ్ది ఉత్సవం
మద్రాసులోని ప్రముఖ ప్రకటన వ్యాపారసంస్థలలో నొకటయైన ఎఫ్ పెస్సు పబ్లిసిటిస్ లిమిటెడ్ వారి దశాబ్ది ఉత్సవ సందర్భంలో ఏప్రిల్ 6 వ తేదీ రాత్రి ఫిషానిక్ హోటల్లో పెద్ద విందు ఏర్పాటుచేయబడింది. నగర ప్రముఖ పారిశ్రామికులు, వ్యాపారస్థులు, పత్రికా సంస్థలవారు పలువురు హాజరైనారు. సంస్థ డైరెక్టర్లయిన శ్రీ కృష్ణన్, రామచంద్రన్, గణపతి గారలు అతిథులను ఆహ్వానించారు.
భోజనానంతరం శ్రీ కృష్ణన్ తమ సంస్థ పడ్డకిందట ఎలా స్థాపింపబడినదీ, ప్రకటన వ్యాపార భివృద్ధికి తమ యథాశక్తి ఎలా పాటుపడినదీ, భవిష్యత్తులో తమ ఆశయాలు వివరించి, విందునకు విచ్చేసినవారికందరికి తమ కృతజ్ఞత తెలియజేశారు.
మెసర్స్ వర్మన్ అండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరైన మిస్టర్ అయాన్ కమ్మింగ్ ప్రసంగిస్తూ ఈ సంస్థకు పటుకొమ్మలుగా పనిచేస్తున్న ముగ్గురు పోదర్లు గుణగణాలను గురించీ, ప్రకటన వ్యాపారంలో వారు చేస్తున్న కృషిని గురించీ ప్రశంసించారు. వారికి చాలా మంచి భవిష్యత్తు వున్నదని అంటూ యీ సంస్థ తరతరాలుగా వర్ధిల్లాలని ఆశిస్తున్నామన్నారు.

టెండరు నోటీసు
భీమవరం మున్సిపాలిటీకి 1955-56 వ సంవత్సరమునకు ప్రింటింగు టైపింగు పనులకు 20-4-55 వ తేదీ పొయింట్రము వాలుగు గంటలవరకు సీలు టెండర్లు తీసుకొనబడును. ధరపత్రము రు. 50/- లు చెల్లించిన టెండర్లు మాత్రమే అంగీకరింపబడును. టెండరు ఫారములు తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో రు. 1-0-0 లు చెల్లించి పొందవచ్చును.
కమీషనరు,
భీమవరం మునిసిపాలిటీ.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నెం. 9212/54
వాది: టి. కుప్పుస్వామినాయుడు.
ప్రతివాది: ముని చంగయ్యా, పత్తులూరు పోస్టు, రాజంపేట.
ప్రతివాదికి యిందువెంట తెలుపునది యేమనగా, వాది రు 109-15-9 లు, ఖర్చులు రాబట్ట పైదావా దాఖలు చేసినాడు, సదరు దావా ఆఖరు తీర్మానం నిమిత్తం 12-4-55 ఉ॥ 10.45 గంటలకు 2-వ జడ్జిగారి యెదుటకు వాయిదా వేయబడినది ప్రతివాది హాజరు కానంత ఎక్సుపార్టీగా తీర్మానింపబడును.
టి. త్యాగిరాయ అయ్యర్, వాది అడ్వకేటు.

ప్రకటన
1955 ఏప్రిల్ 1 వ తేదీ మొదలు తూర్పు గోదావరిజిల్లా పల్లంకుర్రు గ్రామంలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతి లను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ టి. భీమశంకరంగారి స్థానే శ్రీ గంధి పీతారామస్వామిగారిని మా న్యూస్ వెండరుగ నియమించడమైనది.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

ప్రకటన
1955 ఏప్రిల్ 1 వ తేదీ మొదలు పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి గ్రామంలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతి లను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ చిళ్ళపల్లి శోభేశ్వరరావుగారిని మా న్యూస్ వెండరుగ నియమించడమైనది.
మా మేనేజరు, ఆంధ్రపత్రిక.

క్రీడారంగం

వాలిబాల్ టెస్టులో రష్యాపై ఇండియా గెలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: ఇండియా ఈ వేళ యిక్కడ రష్యా వాలీబాల్ జట్టును మూడవ టెస్ట్ పోటీలో ఓడించింది: (15-10, 5-15, 15-12. 0-15, 15-9) కలకత్తాలో మొదటి పోటీలో కూడ ఇండియా గెలిచి ఉన్నందువల్ల, ఈ టెస్ట్ వరసలో గెలుపు ఇండియాకే లభించింది.
రష్యా జట్టు ఇండియాలో మొత్తం ఆడిన 14 పోటీలలోనూ ఈ రెండు టెస్ట్ పోటీలలోనే ఆడింది. కీవ్ స్పారక్ జట్టు రష్యా తిరుగుప ఈ పర్యటనలో పాలొన్నది. త్రివేంద్రంలో జరిగిన రెండవ టెస్ట్ పోటీలోనూ, ప్రాంతీయ జట్లతో జరిగిన 11 పోటీలలోనూ రష్యన్ జట్టే గెలిచింది.
ఈ వేళ పోటీ చాలా పటుదలతో సాగింది. మొదటి గేమును ఇండియా 15 పాయింట్ల తేడాతో గెలవగా, రెండవ గేమునుంచ్యా 10 పాయింట్లతో గెలిచింది. మూడవ గేమును ఇండియా 7 పాయింట్ల తేడాతో గెలవగా, నాలుగవ గేములో ఒక్క పాయింటుకూడ ఇవ్వకుండా రష్యా గెలిచింది. అయితే ఇండియా జట్టు ఏమీ చలించకుండా 6 పాయింట్ల తేడాతో చివరి గేమును గెల్చుకున్నది.
ఆట మొత్తంమీద రష్యను కౌపెన్ పినుసోవ్ చాల అద్భుతంగా ఆడాడు ఎడంచేతితో గురితప్పకుండా మహా ధాటిగా అతడు కొట్టేదెబ్బలకు ఎదురు లేకుండా పోయింది. కాని అయిదో గేములో ఇండియా ఆటగాళ్లు అతిక్షిప్త నెట్ దగ్గరే నెట్టిపారేసి చకచకా 10.2 స్కోరుచేయడం వెలిగారు. ఇండియా జట్టులో గురుదయాల్, గురుదేవ్, అవినాశ్ ప్రభృతులు బాగా ఆడారు.
పోటీతరువాత ఉభయ జట్లనూ ప్రధాని నెహ్రూకి పరిచయం చేశారు.
ఇండియా ఈ ఆటలో మూడు సార్లు ఆటగాళ్లను మార్చింది. 3 వ గేములో మదన్లాల్ బదులు కులదీప్‌నూర్ వ గేములో దిన నాథ్ కు బదులు జస్వంతసింగ్ చావానూ, కులదీప్‌కు బదులు అవినాష్‌నూ తీసుకునివచ్చింది. రష్యన్లు ఒక్కసారి చివరి గేములో మార్పుచేశారు. మొయిసెంకో బదులు సోయికోను తీసుకువచ్చారు.
ఇండియా-పతి గురుదయాల్, తిలక్ రాజ్, మదన్లాల్, సర్దారీలాల్, దిన నాథ్, అవినాశ్ చందర్, కులదీప్ చోప్రా, జస్వంత్ సింగ్ చావా, గురు [illegible] (కౌపెన్)
రష్యా — పినుసోవ్ (కౌపెన్) టైసిర్విన్, పంఫూర్, సాల్ చెంకో సోయికో, మొయ్‌సెంకో, ఫిలిపావ్.

థామస్ కప్ బాడ్మింటన్

బొంబాయి, ఏప్రిల్ 7: ఈ వారాంతంలో బొంబాయి జింఖానా కోర్టులో ఆసియా ప్రాంతి థామస్ కప్ బాడ్మింటన్ ఫైనల్స్ పోటీలు జరుగుతవి. ఇండియా తరపున సంధూ నాథ్ సేకర్, అమృత్‌లాల్ దివాన్, రవీంద్రబాబ్ డోంగ్రే, మనోజ్ గుహ, గజానన్ హెమ్మనీ పోటీచేస్తారు. హాంకాంగ్ తరపున సేమ్‌రాయ్, రాబర్టుసేమ్, పాట్రిక్ వాంగ్ కె. ఎస్. లూ పోటీచేస్తారు.

నైలునదిలో ఈతపందెం

కైరో, ఏప్రిల్ 7: నేడిక్కడికి 20 మైళ్ళలో ఉన్న హెల్వాన్‌నుంచి నైల్ నదిలో రెండురోజులపాటు నిర్విరామంగా ఈతపోటీలు ప్రారంభమయినవి. మొదటి అంకె 20 మైళ్ళను ఈజిప్టు ప్రతినిధి హమీద్ ముస్తఫా 11 గంటల 30 నిమిషాల్లో ఈది మొదటివాడుగా వచ్చాడు. మొత్తం 33 మంది పోటీదార్లలో ముగ్గురు స్త్రీలుకూడా ఉన్నారు.

రొంపేరు టెన్నిస్ పోటీలు

బాపట్ల, ఏప్రిల్ 7: ఇక్కడ రొంపేరు టెన్నిస్‌క్లబ్ ఆధ్వర్యాన జరుగుతున్న టెన్నిస్ పోటీలలో ఇప్పటివరకు ఫలితాలు ఈవిధంగా ఉన్నవి: సింగిల్స్ జెవత సుబ్బారావు కె. రాఘవరావును, సి. సూర్యనారాయణ మహమ్మద్ బాషాను, డి. నారాయణరావు, జి. నాగయ్యను, కె. సుబ్రమణ్యం ఎస్. రామచంద్రరావునూ, బి. ఎల్. నారాయణ బి. శివాజీని, కె. ఎస్. విజయరాఘవన్ పరిమాంపనూ, కె. సుబ్రమణ్యం, డి. సుబ్బారావునూ, బి. ఎల్. నారాయణదాసును ఓడించారు.
డబుల్స్‌లో నాగయ్య, సూర్యనారాయణరావులు సార్వభౌమరావు, హంపలను ఓడించారు.

ఆంధ్రరాష్ట్ర బిడ్జి పోటీలు

ఆంధ్రరాష్ట్ర బిడ్జి చాంపియన్‌షిప్ పోటీలు ఏప్రిల్ 28 నుంచి 27 వరకూ తెనాలిలో జరుపబడుతవని ఆంధ్రాబిడ్జి ఎసోసియేషన్ కార్యదర్శి ఎ. రామమూర్తిగారు తెలియజేస్తున్నారు. దరఖాస్తులను 15 వ తేదీలోపల డా॥ బి. పుల్లయ్య, ఎం. బి. బి. ఎస్. కొత్తపేట, తెనాలి అనే చిరునామాకు పంపాలి.

రేడియో

ఆదివారం, ఏప్రిల్ 10

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 బి వలె 7-30 ఎవలె 8 ఆంగ్ల వార్తలు.
మ॥ 1 మద్రాస్ వలె 1-30 ఎవలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 4 బొమ్మరిలు.
సా॥ 5-30 కె. కర్ణాట్ వేణువు 6 గీత వలె వై. ఫణిభూషణాచారి 6.15 ప్రాంతీయ వా. 6.25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ॥ కార్యక్రమం పండితరాయలు (బుర్రకథ) రచన గొడవర్తి భాస్కరరావు 7 తెలుగు వా. 7-15 గ్రామ॥ కార్యక్రమం పండితరాయలు (2 వ భా) 7.30 చిన్నయ లహరి 8 జి. కె. సుబ్రహ్మణ్యం 8-30 ఫిలిపవలె 8-45 గానసుధ (రి) 9 ఆంగ్ల వా. 9 15 గీతావళి ఫణి భూషణాచారి 9-30 రసమయ సీతారత్నాగము తిక్కన, కంకంటి పాపరాజు కవితా సామ్రాజ్యము ((ప్రసంగం) గంటి జోగి సోమయాజి. 9-45 ఈ స్టర్ కొంటాటా (ఈస్టర్ పండుగకు ప్రత్యేక సంగీత కార్యక్రమము, సెయింట్ పాల్ బర్నివాద్య బృందం (విజయవాడ) 10 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 ఉదయగానము (రి) 8 ఆంగ్ల వా. 8-15 ముడిలొండాన్ కృష్ణమూర్తి.
మ॥ 1 ఎం. ఐ. ఆర్. వాద్యగోష్ఠి 1-30 (రి) 1-40 హిందీ వార్తలు 1-50 (రి) 2-0 తమిళ వార్తలు 2-30 తిరుచిరలె. 3-0 పూరానూర్ రామమూర్తి చిత్తూరు గోపాలకృష్ణ (వ) మద్రాసు కణ్ణన్ (మృ) 4-0 బి వలె 4-30 పాశ్చాత్య సంగీతం. (రి)
సా॥ 5-30 ఎం. పద్మనాభఅయ్యర్ 6.0 ఆంగ్ల వార్తలు. 6 10 క్రీడా సమీక్ష (ఆం.) 6 15 ప్రాంతీయ వా. 6-25 పర్వతివర్ధని బాలసుబ్రహ్మణ్యం వీణ 7.15 తమిళ వా. 7-30 సంధ్యా గానం (రి) 7-45 ఎం. కల్పకం 8-30 ఫిలిపలె. 8.45 బి వలె. 9-0 ఆంగ్ల వా. 9-15 ఎస్. కల్యాణరామన్ 9-45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 6-55 ఎ వలె. 7.0 తెలుగు వా. 7-15 కీర్తనమాల (రి) 7-30 పిల్లలకు (త) 8-0 ఎవలె. 8-15 మైసూరు వలె. 8 30 కోటీశ్వర అయ్యర్ కృతి ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 8-45 నాటిక (మృదంగం.)
మ॥ 1.0 ఎ వలె 1-30 ఆంగ్ల వా. 1.40 (రి) 1-50 తెలుగు వా. 2-20 ఆటరిదుపు 3-0 ఎ వలె. 4-0 లలిత గీతం 4-30 ఎ వలె.
సా॥ 5.30 ఎవలె. 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతము 6-45 గ్రామ॥ కార్యక్రమం పండితరాయలు (బుర్రకథ) గొడవర్తి భాస్కరరావు 7-0 తెలుగు వా. 7-15 బుర్రకథ (2 వ భాగం.) 7.30 ఎ వలె. 7-45 తిపాల పెట్టి (త) 8 ఎవలె 8-30 మణికృష్ణమూర్తి వయోలిన్ 9 ఎవలె 9-15 ఈశ్వర్ సందేశము (రి॥ రి॥ జేవిడ్ చెల్లప్ప (మద్రాసు బిషప్) 9-30 రసమయి (విజయవాడ వలె) 9-45 స్వాతి తిరునాళ్ అపురూప కృతులు ఎస్. రాజం 10 శ్రోతలుకోరిన పాటలు (రి) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ సమీక్ష 7 తెలుగు వా. 7.15 సంగీతపాఠం 7-30 గీతావళి షేక్ మహబూబ్ 7-45 సరళ సంగీత్ 8 ఆంగ్ల వా. 8 15 హిందీ వా. 8.30 గాత్ర సంగీతం 9 ఆకాశవాణి 9-45 బాలవినోదం.
మ॥ 12 30 ఆకాశవాణి 12-50 మరాటీ వా. 1 ఖయాల్ 1.30 గీతి మంజరి (రి) 1-50 తెలుగు వా.
సా॥ 5-30 ఖయాల్ 5-45 గాత్ర సంగీతం 6 మరాటీలో కార్యక్రమం 6-30 భందగీత్ (రి) 6.40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ జానపద గీతాలు 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ—పశువుల సెంపకము! శాస్త్రీయ పద్ధతి (ప్రసంగం) బిపణి వీధి (సమీక్ష) 7-45 కన్నడ వా. 8 ప్రణాళికా నిర్వాహకుల సమస్యలు: ఉద్యోగము నుండి తొలగింపు, నిరుద్యోగము ((ప్రసంగము) ఎం. ఎస్. రాజలింగం (పబ్లిక్ వర్క్స్ కార్మికశాఖల ఉపమంత్రి—హైదరాబాద్) 8.15 ఉప్పలపాటి అంకయ్య 8-30 ఫిల్లిపలె 8-45 ఉప్పలపాటి అంకయ్య 9 ఆంగ్ల వా. 9-15 ఉరూ వా. 9 30 రసమయి 9.45 ఉప్పలపాటి అంకయ్య 10-30 ప్రసార సమాప్తి.

కోయంబత్తూర్ టెన్నిస్

కోయంబత్తూరు కాస్మోపాలిటన్ క్లబ్‌లో నాన్కోర్ బర్ అండ్ ప్లాస్టిక్ లిమిటెడ్ వారి అధ్వర్యాన ఈ నెల 10, 11 తేదీలలో ఎగిబిషన్ పోటీలు జరగబోతున్నవి. దేశంలో మొట్టమొదట టెన్నిస్ బంతుల ఉత్పత్తికి పూనుకున్న ఈ సంస్థ తియారుచేసిన బంతులతోనే ఈ పోటీ జరుగుతుంది. ఇందులో ఆర్కె నస్రా విష్టుమోహన్, ఎం. ఎ. జి. అప్పారావు, పి. రామకృష్ణ, ఎం. ఎ. ఎం. రామస్వామి, ఎస్. శ్రీనివాసన్ ప్రభృతులు ఆడతారు. కర్ కృష్ణన్‌కూడ బహుశా ఆడవచ్చు.

శ్రీ డబ్ల్యు జి హెన్‌షిల్‌వుడ్

జి వి కె మూర్తిగారు

బ్రూక్‌బాండ్ కంపెనీ అధ్యక్షుని విరమణ

మదరాసు, ఏప్రిల్ 8: బ్రూక్ బాండ్ ఇండియా లిమిటెడ్ అధ్యక్షుడు డబ్ల్యు. జి. హెన్‌షిల్‌వుడ్‌గారు కంపెనీకి 29 ఏండ్లు సేవచేసి ఏప్రిల్ 1-వ తేదీని ఉద్యోగంనుండి విరమించారు. ఆయన 1925 సం॥ భారతదేశానికి వచ్చి మొదట కలకత్తాశాఖ మేనేజరుగా నుండి తుదకు కంపెనీ అధ్యక్షస్థానంకూడా పొందారు. అతనికాలంలో కంపెనీబాగా అభివృద్ధిగాంచినది. ఆయనస్థానంలో శ్రీ జి. వి. కె. మూర్తిగారు ఇపుడు కంపెనీ అధ్యక్షుడుగా ఏప్రిల్ 2-వ తేదీని ఉద్యోగం స్వీకరించారు.
ఈ పదవికి రాగల్గిన ప్రథమ భారతీయుడు శ్రీ మూర్తిగారు. ఆయన 1939 లో కోయంబత్తూరునందు సేల్స్‌మన్‌గా కంపెనీలో చేరి ఉన్నతివుద్యోగాలను పొంది 1953 సం॥ నుండి డిప్యూటీ చైర్మన్‌గా పనిచూచారు.

మురికిపేటలలో ప్రజల స్థితిగతులు

కర్నూలు, ఏప్రిల్ 7: పేద ప్రజలకు ముఖ్యంగా మురికిపేటల్లో నివసించే ప్రజల జీవిత ప్రస్థితులు దక్కదిద్దుటలో మహిళలు ముందుకు రావాలని శ్రీమతి సుమంత్రి వేదే గతరాత్రి మహిళాసమాజ వార్షికోత్సవసభలో బహుమతి ప్రధానం గావిస్తూ వుద్బోధించారు.
శ్రీమతి మోనప్ప అధ్యక్షత వహించారు.
ప్రార్థనానంతరం నృత్య, విచిత్ర వేషధారణ ప్రదర్శనలు జరిగినవి. కుమారి సుశీలాబాయిగారు నివేదిక సమర్పించారు. గత సంవత్సరంకన్నా యీ ఏడు సభ్యుల సంఖ్య పెరిగిందనీ, వజ్రాన్నిక కార్యక్రమాలు, సంఘసేవలో చురుకుగా పాల్గొంటున్నారనీ, ఉచిత హిందీ తరగతులు నిర్వహింపబడుతున్నవనీ నివేదికలో పేర్కొన్నారు.
పిల్లలకు వార్షిక ఆటల పోటీలుజరుపబడినవి. శ్రీమతి మోనప్ప ప్రసంగించారు.
1955-56 సంవత్సరానికి దిగువన నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షురాలు-శ్రీమతి ఓ పుల్లారెడ్డి, ఉపాధ్యక్షురాలు-శ్రీమతి పి. కె. మోనప్ప, కార్యదర్శిని-కుమారి ఎం. జె. సుశీలాబాయి, సంయుక్త కార్యదర్శిని - కుమారి రజినిప్రకాశరావు, ఆడిటరు - శ్రీమతి వి. కె. రావు, క్రీడా శాఖ కార్యదర్శిని-శ్రీమతి లీలా వెంకట్రామన్, కోశాధికారిణి-శ్రీమతి వరలక్ష్మి బాసిరెడ్డి, మరో 16 మంది సభ్యులు.

తిరుపతిలో ప్రత్యేక ఆరోగ్యశాఖ సిబ్బంది

తిరుపతి, ఏప్రిల్ 4: ప్రజారోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వి. సోమసుందరరావుగారు ఇచట రెండు రోజులు మకాంచేసి మహూచి సోకిన పేటలను తనిఖీ చేశారు. ప్రత్యేక ఆరోగ్యశాఖ సిబ్బంది పనిచేయాలని పంటనే పురిస్తూ చేశారు. శ్రీ ఆర్. యం. రత్నంగారు వారిని కలసికొని కేంద్ర గ్రాంటును భద్రపరచి మలేరియా నిరోధించాలని కోరారు. త్వరలో ఇచట మలేరియా నిపుణులు రాగలరని తెలుస్తున్నది.

బొంబాయిమార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 8:

పండి (100 తు.)	166 5-0
బంగారం (1 తు.)	94 8-0
పావరిన్	59-12-0

కలకత్తా ధరలు: రు. 161-6-0 94 2-0, 59.12-0.

న్యూయార్క్ దూది

మార్చి వాయిదాధరలు

న్యూయార్క్, ఏప్రిల్ 7. న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర	33.57.
నేట ముగింపు ధర	33.70.

శ్రీసోమంచిలింగయ్య చిత్రపటావిష్కరణ

సంస్కృతపాఠశాలవార్షికసభలో ప్రశంసలు

ఏలూరు, ఏప్రిలు 5: స్థానిక సంస్కృతి పాఠశాల వార్షికోత్సవం శ్రీమండలీక వంకటశాస్త్రిగారిఅధ్యక్షతను జరుపబడింది
సభలో శ్రీ పోలూరి కామేశ్వరరావుగారు, పాఠశాలస్థాపకులైన కీ. శే. శ్రీ సోమంచి లింగయ్యగారి భాషా సేవనుగురించి ప్రసావించారు. తరువాత శ్రీ లింగయ్యగారి చిత్రపటం ఆవిష్కరింపబడింది. గరికిపాటి మల్లప్రధానులుగారు, శ్రీ పండితారాధ్యుల పీఠేశలింగంగారు, శ్రీ రుద్రభట్ల సీతారామశాస్త్రిగారు ఉపన్యసించారు. పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, పాఠశాలలో ఏర్పాటుచేయబడిన డిబేటింగ్ సమాజాన్ని ప్రతిశాల పాఠశాలలో చదువుకునే విద్యార్థికి ఉపకారవేతనం క్రింద యివ్వబడుతుందని ప్రకటించారు.
శ్రీ భోగరాజు బుచ్చిరామయ్యగారు పాఠశాల విద్యార్థులకు భోజనవసతి ఏర్పాటుచేయవలసిన అవశ్యకత వివరిస్తూ, తాము ప్రతిసంవత్సరమూ 10 బసాల ధాన్యం విరాళంగా యిస్తామని వాగ్దానంచేశారు. శ్రీ బులుసు వెంకటరామమూర్తిగారి వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

అనంతపురం పాఠశాలల వార్షికోత్సవాలు

అనంతపురం, ఏప్రిల్ 4: భూబ్బిశ్రీరాములు మ్యునిసిపల్ మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవము నిన్న రిటైర్డు జిల్లాకలెక్టరు శ్రీ బి. జాగప్పగారి అధ్యక్షతన జరిగెను.
శ్రీ మేడా సుబ్బయ్యశెట్టిగారు శ్రీ విజేకానంద, శ్రీ టి. ప్రకాశంగారి చిత్రపటములను స్కూలు లకు బహుమతి గా ప్రదానమున అవిష్కరించారు. వివేకానందుని పటము శ్రీమతి పద్మావతిమ్మగారి చేతను, ప్రకాశంగారి చిత్రపటము శ్రీ టి. చిన్నయ్య నాయుడుగారి చేతను ఆవిష్కరింపబడెను. శ్రీ బి జాగప్పగారు ప్రసంగించుచు త్వరలో ప్రైవేటు పాఠశాలలు హైస్కూలుగా చేయుటకు మునిసిపాలిటీవారు ప్రయత్నించవలెనని అన్నారు.
శ్రీ జి. శేషశర్మగారు పాఠశాల నిర్వహణమును గురించియు దాని అవసరములను గూర్చియు నివేదించారు.
విద్యార్థులు నాటక ప్రదర్శనము లిచ్చారు. శ్రీ నరసింహశాస్త్రిగారి వందనములతో కార్యక్రమము ముగిసెను. (స్వ. వి.)

బాలికల ఉన్నతపాఠశాల

గత వారమున జిల్లాకలెక్టరు శ్రీ కె. కొండలరావుగారి అధ్యక్షతన బాలికల ఉన్నతపాఠశాల వార్షికోత్సవము జరిగినది.
ఆటలు, నాటక ప్రదర్శనములు యథారీతిగా జరిగినవి. శ్రీమతి డి. కె. బాలసుందరం స్కూలు నివేదిక సమర్పించుచు అభివృద్ధి వివరించారు. స్కూలు ప్రస్తుత భవనమునుండి మరియొక కేంద్రప్రదేశమునకు మార్చుట అవసరమని తెలిపారు.
శ్రీ కె. కొండలరావుగారు స్కూలు అభివృద్ధిని ప్రశంసించారు. శ్రీమతి సంధ్యావతి కొండలరావుగారు విద్యార్థినులకు బహుమతులు పంచారు.
పంచాయతీకోర్టు అధ్యక్షుడు, అనంతపురం పంచాయతీకోర్టు హాజీ ఖాజా హుసేన్‌గారిని అధ్యక్షునిగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

ఆలూరు తాలూకాలో మంచినీటి ఇబ్బంది

ఆలూరు, ఏప్రిల్ 4. ఆలూరు తాలూకాలోని 94 గ్రామములలో 22 గ్రామముల ప్రజలు మంచినీళ్ళకై కనీసం 5 మైళ్లు నడ్డి తెచ్చుకోవలసియున్నది. అందులో ముఖ్య మైన గ్రామాలు జోహరాపురం, ఏరూరు, మెదేపాళెం, గుమ్మనూరు, బంటనపాళెం, చేలినపాళెం, మొలగవల్లి గ్రామములలో, నీటి ఇబ్బంది మరీ దుర్భరంగానున్నది. డిప్యూటీ కలెక్టరు శ్రీ సత్యనారాయణగారు శాసనసభ్యులు శ్రీ హెచ్. రామలింగారెడ్డిగారిలో కలసి చింతకుంట, మెదేపాళెం గ్రామముల పరిస్థితులను మాచివచ్చారు.

వేమంగిరిలో భూదానం

రాజమండ్రి, ఏప్రిల్ 6: రాజమండ్రితాలూకా వేమగిరి గ్రామవాస్తవ్యులు శ్రీ ఎలుగుబంటి వెంకటబలంగారు యర్ 5-78 సెంట్ల పల్లపు భూమిని దానంచేశారు. శ్రీ ప్రభాకరజీ-శ్రీ మోతే నారాయణరావు, శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారీ భూదానమును పరిగ

ప్రధానిపై కేరళ పత్రిక ఆరోపణ

తానుపిల్లెకు షేహూ వ్రాసిన లేఖలప్రచురణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: తిరువాంకూ తమిళనాడు కాంగ్రెసు వ్యవహారాల విచారణయందున్న కేసులను ఉపసంహరించు కోవడం గురించి ప్రధాని నెహ్రూ పిళ్ళైగారికి వ్రాసిన లేఖలు యిచ్చి ఆరోపణలు చేస్తూ పి. యస్. పి. పత్రిక 'ప్రవదాం' (తిరువూరు) ప్రకటనమైన ఒక సంపాదకీయం లోనూ ప్రధాని నెహ్రూ తిరువాంకూర్ ముఖ్యమంత్రి పట్టం తానుపిళ్ళైగారికి వ్యక్తిగతంగా వ్రాసిన 2 లేఖలు వారి పత్రికల్లో ప్రకటనకు గురియయ్యాయి.

"తిరువాంకూరు తమిళ నాడు కాంగ్రెసుతో మీరు రాజీ సాధించడానికి ప్రయత్నించడానే వేదో వంచించి కుట్ర పన్నించినట్లు వ్రాసిన ఆ సంపాదకీయంలోని అంశాలకు ప్రధాని నెహ్రూ పిళ్ళైగారికి వ్రాసిన లేఖలో ఆశ్చర్యాన్ని వెల్లడించారు. ఎట్టి రాజీకీ తాము యత్నించడం వ్యతిరేకత చూపలేదన్నారు. మీ మంత్రివర్గం పడిపోవాలని నేనే కోరుకున్నదూ కోరలేదని మీరు తెలుసుకోవాలని కూడా అన్నారు. వారాయిశ్రీలు, అట్టి పరిణామం రకుండా చేసుకునేందుకే అడుగు అడుగునా ప్రయత్నించామన్నారు. 'ప్రవదాం' లో ప్రకటనకు ఖండన ఒకటి ప్రకటించడం మీకూ, వారికూడ బాగుంటుందన్నారు.

ఆవిధంగా ఒక ఖండన ప్రకటించినా పరే, లేదా కనీసం యీ విషయంగా తాము అయనకు వ్రాసిన లేఖనయినా ప్రకటించమని ప్రధాని తమ రెండు ఉత్తరాలలో పిళ్ళైగారిని కోరారు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యస్. వాయర్ గారు ఈసందర్భంగా వ్రాసిన తమ ప్రకటన గానిస్తూ, మార్చి 10 తేదీన తమ మొదటి ఉత్తరానికి కనీసం అందినట్లు బదులైనా రాకపోయేటికి ప్రధాని మార్చి 24 తేదీ వాడు పిళ్ళైగారికి మళ్లీ ఉత్తరం రాశారనీ, దాని ఆధారం ఖండించడానికి బదులుగా రాష్ట్ర శాసన సభలోని తమ పక్షంలో తానుపిళ్ళైగారు అదేవిధి పలహారే ప్రస్తావించారనీ, అయినప్పటికీ ఆ పక్షపరిస్థితిని సరిదిద్దడానికి ఎటువంటి ప్రయత్నమూ లేదనీ ప్రధాని తాను పిళ్ళైగారికి వ్రాసిన రెండు ఉత్తరాలనూ విడుదల చేయడానికి అనుమతించిందనీ చెప్పారు.

పట్టం తానుపిళ్లై విచారప్రకటన

తిరువనంతపురం, ఏప్రిల్ 6:— తమ పక్షానికు గురుతు అయిన తమిళనాడు ప్రతిపక్షం ఆదివారం వ్రాసిన సంపాదకీయం గురించి తాను పోయినవారం వ్రాసిన ఆ ప్రధాని ప్రజాసోషలిస్టు పక్షం అధ్యక్షుడు, పూర్వముఖ్యమంత్రి పట్టం తానుపిళ్ళై నేడు బహిరంగపరిచారు.

ఆ పత్రిక వ్రాసిన సంపాదకీయంలో తమ ఆరోపణలను ఖండించవలసినదని నెహ్రూ తామపిళ్ళైకు వ్రాసిన లేఖలూ తమకు కాంగ్రెస్ కార్యదర్శి పి. మాధవన్ వాయర్ నిన్న బహిరంగపరిచారు. దానిమీదట తాను పిళ్ళై ఈ ఉత్తరాన్నీ, ఇదివరలో నెహ్రూకూ తమకూ నడిచిన మరి రెండు ఉత్తరాలు బహిరంగపరిచారు. లేకపోతే ప్రజలకు సంపూర్ణంగా విషయం బోధపడదని పిళ్ళైఅన్నారు.

పార్టీ పత్రికకు వ్రాసిన లేఖలో పిళ్ళై, నెహ్రూకు రురుదైశాలు ఆరోపించినందుకు విచారం వెల్లడించారు. అసలు ఆపత్రిక సంపాదకీయంలో ప్రస్తావించబడిన తమకూ, నెహ్రూకు జరిగిన సంభాషణాంశాలే సరికావనీ, ఆరోపణలు కలిగించేరీతిగా వున్నవనీ కూడా తెలియజేశారు. తిరువాన్కూరు తమిళనాడు కాంగ్రెస్‌తో పరిష్కారానికి రావటమనే ప్రసక్తేలేదు కనుక నెహ్రూ అందుకు అడ్డంవచ్చారనే మాటే రాదనీ, తామధికులూ చర్చించిన తి. త. వా. కాం. వారు తమపై చెప్పకొంటే కేసులు ఉపసంహరించటమూ ఆనేదానిని గురించేనని నెహ్రూ అది మంచిదికాదని పలహా ఇచ్చారనీ పేర్కొన్నారు.

పిళ్ళై నేడు విడుదలచేసిన మిగతా ఉత్తరం లేఖంలో ఫిబ్రవరి 19 ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకొన్న తిరువాతి అయిన నెహ్రూకు వ్రాసిన ఉత్తరమూ, దానికి 22-వ తేదీన నెహ్రూ వ్రాసిన జవాబూ, పిళ్ళై వ్రాసిన ఉత్తరంలో తిరువాంకూర్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు 1954 డిసెంబరు 16-వ చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించిందనీ, ఇదిరు ప్రజాపోషలిస్టు సభ్యులకు ఆశకల్పించి, మనసు విరిచిందనీ, ఇప్పుడు తి. త. వా. కాంగ్రెస్ వారిపై గల కేసులను ఉపసంహరించాలని ఆలోచిస్తోందనీ ఆరోపించారు. నెహ్రూ తమజవాబులో ఈ ఆరోపణలలో నిజంలేదన్నారు.

తూర్పు బెంగాల్ కాందిశీకులు

సరిహద్దు మరాసేది లేదని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: తూర్పు పాకిస్థాన్ నుంచి వస్తున్న కాందిశీక ప్రవాహాన్ని అరికట్టడానికి సరిహద్దులను మార్చాలన్న సూచన స్వయమైందికాదని, ఇండియా పాకిస్థాన్‌లు చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి ఈ కాందిశీకులు వస్తున్నారని, ఆ ఒప్పందం రద్దయితేనేగాని, ఈ సరిహద్దులను మార్చడం సాధ్యం కాదని నెహ్రూ చెప్పారు.

రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఈ విషయమై పరిశీలన చేయడానికి త్వరలోనే ఈ రెండు దేశాల మైనారిటీ శాఖల మంత్రులు తూర్పు పాకిస్థాన్‌లో పర్యటన చేయవచ్చునని గూడా వెల్లడి చేశారు. ఇది విషయాన్ని న్యాయమంత్రి, మైనారిటీల మంత్రి అయిన శ్రీ సి. సి. బిశ్వాస్ గూడా సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ చెప్పారు. ఈ పర్యటన, ఎప్పుడో జరిగి వుండవలసింది. కాని వారు గుస్సీ చెయ్యడం వల్ల పడలేదు. ఇప్పుడు పాక్ మైనారిటీ మంత్రితో ఈ విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాను అని ఆయన అన్నారు.

ఈ కాందిశీక ప్రవాహానికి కారణం ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ అందుకు ఆర్థిక కారణాలు కారణం కావచ్చునని అన్నారు. ఈ కారణాన్నే అది వరకు ఒక సారి చెబితే పాకిస్థాన్ అధ్యంతరం చెప్పివుంది.

బహిరంగపరిచారు. దానిమీదట తాను పిళ్ళై ఈ ఉత్తరాన్నీ, ఇదివరలో నెహ్రూకూ తమకూ నడిచిన మరి రెండు ఉత్తరాలు బహిరంగపరిచారు. లేకపోతే ప్రజలకు సంపూర్ణంగా విషయం బోధపడదని పిళ్ళైఅన్నారు.

పార్టీ పత్రికకు వ్రాసిన లేఖలో పిళ్ళై, నెహ్రూకు రురుదైశాలు ఆరోపించినందుకు విచారం వెల్లడించారు. అసలు ఆపత్రిక సంపాదకీయంలో ప్రస్తావించబడిన తమకూ, నెహ్రూకు జరిగిన సంభాషణాంశాలే సరికావనీ, ఆరోపణలు కలిగించేరీతిగా వున్నవనీ కూడా తెలియజేశారు. తిరువాన్కూరు తమిళనాడు కాంగ్రెస్‌తో పరిష్కారానికి రావటమనే ప్రసక్తేలేదు కనుక నెహ్రూ అందుకు అడ్డంవచ్చారనే మాటే రాదనీ, తామధికులూ చర్చించిన తి. త. వా. కాం. వారు తమపై చెప్పకొంటే కేసులు ఉపసంహరించటమూ ఆనేదానిని గురించేనని నెహ్రూ అది మంచిదికాదని పలహా ఇచ్చారనీ పేర్కొన్నారు.

ఇటువంటి సమస్యలెన్నో ఉన్నవి. పిటి విషయంలో ప్రభుత్వ ఖర్చిని కాపవసభ కాంగ్రెసుపార్టీ సభ్యులకు తెలుపుటకు వంటనే పార్టీ సమావేశం యేర్పాటు చేయాలి అని బాపయ్యగారు కోరుతున్నారు.

సింహళంలో బుద్ధ జయంతి

ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వ గ్రాంట్లు

కొలంబో, ఏప్రిల్ 7: వచ్చే రెండు సంవత్సరాలలో బుద్ధజయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం 50 లక్షలరూపాయలు మంజూరుచేయనుద్దేశించిందిట.

ప్రతినిధుల సభ గత రాత్రి 13 లక్షల రూపాయలకు ఒక అనుబంధపు పద్దును ఆమోదించింది. ఈ మొత్తం ఈ గ్రాంటులో భాగమేనని తెలిసింది. ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసిన బుద్ధమాందాలయకు ఈ పైకం అందచేస్తారు. బుద్ధుడు నిర్వాణంపొంది 2500 ఏండ్లు కావటాన్నే కాక, విజయుడనే భారతి రాజు లంకకు వచ్చి, లంకారాజ్యం సాపించి 2500 ఏండ్లు కావటాన్ని కూడా పురస్కరించుకొని ఈ ఉత్సవాలు జరపబోతున్నారు. అన్నివర్గాల ప్రతినిధులతో కూడిన ఈ బుద్ధమాందాలయవారు ఈ ఉత్సవాలకు మొత్తం 180 లక్షలు వెచ్చించబోతున్నారు.

అలెగ్జాండర్ క్లటర్‌బక్

లండన్, ఏప్రిల్ 6: ఇప్పుడు భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్‌గా ఉన్న సర్ అలగ్జాండర్ క్లటర్‌బక్‌ను బరిషు రిపబ్లిక్‌లో రాయబారిగా నియమించారని కామన్‌వెల్తు సంబంధాల శాఖ ప్రకటించింది. రిటైరగుతున్న సర్ వాల్టర్ హాంకిన్‌సన్ స్థానమును ఈయన ఆక్రమిస్తాడు.

కెనడాలో బ్రిటిషు హైకమిషనరుగావున్న సర్ అలగ్జాండర్‌ను 1952 లో భారతదేశానికి మార్చారు. ఉప్పు దేశాలలో పనిచేయగూడదని సైద్యులు ఆయనకు సలహాయిచ్చారు. వచ్చే మార్చాంతం ఆయన భారతదేశము నుండి వెళ్ళి తరువాత ఐర్లాండులో తన ఉద్యోగంలో ప్రవేశిస్తారు.

రష్యా ప్రభుత్వంలో 53 మంది మంత్రులు

పారిస్, ఏప్రిల్ 6: రష్యాలో కొత్తగా బాగ్గు పరిశ్రమశాఖ నొకదాన్ని ఏర్పాటుచేసి దానికొక మంత్రిని నియమించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. దీనితో రష్యా ప్రభుత్వ మంత్రుల సంఖ్య 53 అయింది.

శాసనసభ కాంగ్రెసు పార్టీ సమావేశం

పేట బాపయ్యగారి సూచన

తిరువూరు, ఏప్రిల్ 6: అనేకముఖ్య సమస్యలపై కాంగ్రెసుప్రభుత్వ వైఖరిని గురించి, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు, కాంగ్రెసు శాసనసభ్యులు ఎవరికీ తోచిన సమాధానాలు వారు చెబుతున్నారు. దీనికి కారణం ప్రభుత్వాభిప్రాయాలు కాంగ్రెసు శాసనసభ్యులకు తెలియకపోవడమే గనుక శాసనసభ సమావేశాలు ఎప్పుడు జరిగినా, వెంటనే శాసనసభలో కాంగ్రెసుపార్టీ సభ్యుల సమావేశం ఏర్పాటుచేసి, వివిధ సమస్యలపైనా ప్రభుత్వం అనుసరించబడిన విధానాన్ని స్పష్టం చేయడం అవసరం" అని తిరువూరు ఎం. ఎల్. ఎ. శ్రీ పేట బాపయ్యగారు పార్టీ నాయకుడగు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం పరిష్కరించవలసిన సమస్యల విషయం యీ విజ్ఞప్తిలో యిలా ప్రస్తావించారు.

"కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఎన్నో అంశాలు త్వరగా అమలుజరిపే తీరవలసి ఉన్నది. మద్యనిషేధం తీవ్రంగా అమలుజరిపి, గీత కార్మికులకు వృత్తులు కల్పించబడునని, ప్రణాళికలో పేర్కొనబడింది. ఈవిషయంలో ప్రభుత్వం వంటనే చర్యతీసుకోవాలి. ప్రజాసహకారంతోనే ప్రతిగ్రామంలోనూ, సంఘసేవాభిలాషులగువారితో అవధికారకమిటీలను నియమించాలి. మద్యనిషేధం అమలుజరపడంవల్ల వృత్తులు పోయినవారికి వెంటనే యితర వృత్తులు చూపించాలి. బంజరు భూముల విషయంలో, ప్రజలలో అలజడి కలిగిందడానికి, ప్రతిపక్షాలవారి ప్రయత్నాల ఎదుర్కోవాలి. హైదరాబాదు ప్రభుత్వం చేస్తున్నట్లుగానే ప్రతిగ్రామంలోనూ, అవధికారులతో కమిటీలను నియమించి ఆకమిటీలద్వారా బంజరు భూములు పంపిణీ చేయించడం మంచిది. నందికొండ ప్రాజెక్టు ఆయకట్టు క్రిందికి వచ్చే బంజరు భూములను పంపిణీ చేయగూడదని ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు తెలిసి, పేదప్రజలు నిస్పృహపడుతున్నారు. కాని ఏవో కొన్ని పరతులుమీదనైనా ఆప్రాజెక్టు ఆయకట్టు బంజర్లను పేదలకు పంచిపెట్టే విధానం ఆలోచించాలి. 10 రూ.ల శిస్తు తగ్గింపు నిర్ణయం అమలు జరుపరాదని ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు తెలిసి, రైతులు చాలా అందోళన పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం పునరాలోచించాలి.

ఇటువంటి సమస్యలెన్నో ఉన్నవి. పిటి విషయంలో ప్రభుత్వ వైఖరిని కాపవసభ కాంగ్రెసుపార్టీ సభ్యులకు తెలుపుటకు వంటనే పార్టీ సమావేశం యేర్పాటు చేయాలి అని బాపయ్యగారు కోరుతున్నారు.

హైద్రాబాద్ నగరంలో అస్తిపన్ను హెచ్చింపు

కార్పొరేషన్ బడ్జెట్‌లో దాదాపు 3 లక్షల లోటు భర్తీ చేయడానికి చర్యలు

హైదరాబాదు, ఏప్రిల్ 5: హైదరాబాదు కార్పొరేషన్ స్థాయిసంఘ అధ్యక్షుడు జయాచారిగారు నేడు కార్పొరేషన్ సమావేశంలో 1955-56 సంవత్సరానికి రూ. 2.72 లక్షల లోటు బడ్జెట్టును ప్రతిపాదించారు. లోటును భర్తీ చేయుటకు ఆస్తుల పన్ను నూటికి రూ. 14-8-0 నుంచి రూ. 16-8-0 వరకూ పెంచవలెననీ, పన్నుల పద్దుబాట్లవల్ల మొత్తం ఆదాయం క్రింద టేటికంటే రూ 7.93 లక్షలు పెరుగగలదనీ సూచించారు.

1954-55 సంవత్సరంలో ఆదాయం రు. 57. 26 లక్షలకు రూ. 60 లక్షలు వ్యయం చేయబడింది. 1955-56 సంవత్సరం ఆదాయం రూ. 65.19 లక్షలు రాగలదని అందుకు రూ 67. 91 లక్షలు వివిధ శాఖల క్రింద వ్యయం చేయుటకు సూచించబడింది. కొత్తగా నగర పోలీసులలో చేర్చబడిన ప్రాంతాల అభివృద్ధికి ఒకలక్ష రూ. లు నగరంలో వివిధ సౌకర్యాల అభివృద్ధి చేయుటకు రూ. 9 లక్షలు వ్యయం చేయుటకు సూచించబడింది.

పన్నులు వసూలు చేయుటకు పరిపాలనా నిర్వహణకు ఖర్చు అయేటట్టు కాయేడు పెరుగుతున్నట్టూ, ఖర్చు పొదుపు చేయుటకు మార్గాంతరాలను పరిశీలించడానికి 1953 లో ఒక సంఘాన్ని నియమించినట్లు జయాచారిగారు చెప్పారు.

మొత్తం రూ. 2.72 లక్షల బడ్జెట్టు లోటులోనూ పన్నుల సవరింపువల్ల రూ. 1½ లక్షలు భర్తీ కాగలదని స్థాయి సంఘాధ్యక్షులు ప్రకటించారు.

ఈసంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సహాయంతో కార్పొరేషను కార్మికులకు 200 ఇళ్లు నిర్మించే సంకల్పాన్ని వెల్లడించారు. కార్పొరేషన్ తమ సిబ్బందికి గృహవసతి కలిగించడానికి సంకల్పించడం ఇదే మొట్టమొదటి ప్రయత్నం.

బడ్జెట్టు ప్రతిపాదనలను విమర్శిస్తూ కొందరు పన్నుల విస్తరణకు వ్యతిరేకించారు. కార్పొరేషన్ చట్టంలోని 88 నిబంధనక్రింద ఈ సంస్థానికి పన్నులను విస్తరించే అధికారం లేదని విమర్శించారు.

ఇతరులు పన్నుల విస్తరణ అవసరమని వాదించారు. ఇతర కార్పొరేషనులతో పోల్చిచూస్తే హైదరాబాదులో పన్నులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. 62 చదరపుమైళ్ళ విస్తీర్ణం గలిగి 8.7 లక్షల జనాభా గలిగిన హైదరాబాదు నగరానికి రూ. 60 లక్షల ఆదాయం బహుకొద్ది అనీ, దానిని పెంచుట ఆవశ్యకమనీ వాదించారు.

జయాచారిగారు విమర్శకులు సమాధానమిస్తూ, పన్నులు పెంచకుండా ఆదాయం పెరిగే మార్గాలను సభ్యులు సూచిస్తే వాటిని సహృదయతతో పరిశీలింతుమనీ, సభ్యులు తమ సూచనలను ఈనెల 16 న జరిగే సమావేశంలోగా తెలియపరుచుకోవలసిందనీ చెప్పారు.

బడ్జెట్టును ఆమోదించుటకు సభ 16 తేదీన కూడా వాయిదా పడింది.

కార్పొరేషన్ ఆదాయంలో ఎక్కువభాగం పన్నులద్వారా వస్తుంది. ఈ కార్పొరేషన్ స్థాపకుడు పూర్వం పన్నుల వసూళ్లు అసంతృప్తికరంగా ఉండేవి. బకాయిలు పేరుకొనిఉన్నవి.

కార్పొరేషన్ స్థాపనానంతరం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, చాలా మట్టకు బకాయిలు వసూలుచేయబడెను పాతబకాయిలు ఇంకా రూ. 5,47,259 వసూలు కావలసియున్నవి. అందులో 1955-56 సంవత్సరంలో కార్పొరేషను రు. 1,09,452 వసూలు చేయ సంకల్పించింది. 1954-55 సంవత్సరం అంచనాలలో రూ. 5,54,693 బకాయిలలోనూ ఈ సంవత్సరం రు. 3,88 285 వసూలు చేయుటకు సంకల్పించింది. 1955-56 సంవత్సరం అంచనాలు రు. 15,60,000 లోనూ రు. 12,48,000 వసూలుచేయ సంకల్పించింది. ఈ వసూళ్లరీత్యా ఈ సంవత్సరం వసూళ్లు రు. 17,45,737 పోగయ్యనని అంచనా వేయబడెను.

ఆస్తిపన్నుల తర్వాత కార్పొరేషనుకు అధిక ఆదాయం శకటాల పన్ను ద్వారా లభిస్తుంది. ఈ శకటాల పన్ను ద్వారా ఈ ఏడాది రూ. 6,59,109 వసూళ్లు అంచనా వేయబడెను. అందులో సైకిలురిక్షాల పన్నుల ద్వారా రు. 1,40,000 లభించగలవని అంచనా వేయబడింది. క్రిందటేడు (1954-55) సైకిలురిక్షా పన్నుల ద్వారా రూ. 1,45,529 వసూలయింది.

నగరంలో 7000 సైకిలురిక్షాలకన్నా ఎక్కువ నడపటానికి వీలులేదని ప్రభుత్వ అంతరంగమున్నది. ఒక్కొక్క సైకిలు రిక్షాకూ రు. 20 పన్ను వసూలుచేయబడుతుంది. ప్రభుత్వ అంతరంగమున్నప్పటికీ నగరంలో 10,500 సైకిలురిక్షాలు నడుస్తున్నాయి. కార్పొరేషను 7000 సైకిలు రిక్షాలను మాత్రమే రిజిస్టరు చేసింది. ఆరూ పేజా కార్పొరేషనుకు పాలీనా రూ. 50,000 ఆదాయం పోతున్నది. కాబట్టి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకొని తమ ఆంతరంగమును ఎత్తివేయగలదని కార్పొరేషను ఆశిస్తున్నది. (స్వ. వి.)

భూదాన వారం

హైదరాబాదు, ఏప్రిల్ 6: భూదాన ఉద్యమంయొక్క ఆశయాలనూ, సర్వోదయ సిద్ధాంతం యొక్క ఆశయాలనూ కూడ ప్రచారం చేయుటకే ఈనెల 13 మొదలు 19 తేదీ దాకా దేశమంతటా భూదాన వారం జరుపబడుతుంది.

డోర్నకల్లు జంక్షన్‌లో రైలు ప్రమాదం

ఐదుగురికి గాయాలు

కొత్తగూడెం, ఏప్రిల్ 7: డోర్నకల్లు జంక్షనులో ఇవాళ వేకువజామున ఢిల్లీనుంచి వస్తున్న జనతా ఎక్స్‌ప్రెసు ఒక ప్రయాణీకుల బోగీతో ఢీకొన్న ఫలితంగా అయిదుగురు ప్రయాణీకులు గాయపడారు. అందులో ఒకరికి బలమైన గాయాలు తగిలాయి. ఆ ప్రయాణీకులబోగీ అంతకుక్రితమే విజయవాడ ప్యాసెంజరుబండినుండి విడదీయబడి వుండింది. బోగీలో పై సీట్లలో నిద్రపోతూవుండిన ప్రయాణీకులు కూలిపడిపోయారు. అందులో చెన్నై సెంట్రల్ ఎక్స్‌యిజ్ ఇన్‌స్పెక్టరు పి. వెంకటరావుగారొకరు. గాయపడ్డవారికి రైల్వే డాక్టరు వెంటనే వైద్యచికిత్స జరిపారు. ఈ ప్రమాదానికి అసలు కారణమేమిటో ఇంకా తెలియలేదు. (స్వ. వి.)

సమితి సంస్కృతీ సంఘం

దక్షిణాఫ్రికా నిష్క్రమణ

కేప్‌టౌన్, ఏప్రిల్ 6: సమితి సంస్కృతి సంఘమునుంచి నిష్క్రమించటానికి దక్షిణాఫ్రికా నిర్ణయించింది. ఈ సంగతిని విదేశాంగమంత్రి ఇవ్వాళ ప్రకటించారు. ఆ సంఘం ఈ దేశపు జాతి సమస్యలలో జోక్యం చేసుకొంటున్నందున తామీనిర్ణయం చేసినట్లు ఆయనన్నారు.

ఎమెన్ రాజు సోదరుని అరెస్టు

కైరో, ఏప్రిల్ 7: తన సోదరుని గద్దె దింపితానే రాజు కావాలనిప్రయత్నించిన ఎమెన్ రాజు సోదరులు బసెయిద్ ఉల్ ఇస్లామ్‌ను అరెస్టు చేశారని ఎమెన్ రాయబారవర్గం వారు ఈ వేళ ప్రకటించారు. పాదీ ఆరేబియాకు పారిపోతూ ఉండగా అతన్ని అరెస్టుచేశారు.

రాజుగారి మరొక సోదరుని గూడా అరెస్టు చేశారు.

ఎమెన్ తిరుగుబాటు నాయకుని ఉరి

కైరో, ఏప్రిల్ 7: ఎమెన్ సైన్యశాఖ ఇన్స్పెక్టర్ జనరల్ కర్నల్ అహమ్మద్ ఎహీయా పలయాను ఉరితీశారు. రాజుపై తిరుగుబాటు సాగించినట్లు ఆరోపించబడింది.

ప్రెస్‌కమీషన్ నివేదికపై చర్చ వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: రాజ్యసభలో రేపు జరగవలసివున్న ప్రెస్ కమీషన్ నివేదికపై చర్చ వాయిదా పడింది. హిందూ మైనారిటీ, గార్డియన్‌షిప్ బిల్లుపై చర్చ అనంతరం ఈ చర్చ జరుగుతుంది. ఈ సంగతిని సభ ఉపాధ్యక్షుడు ఇవ్వాళ ప్రకటించారు.

జహేది పర్షియా ప్రధాని రాజీనామా

టెహరాన్, ఏప్రిల్ 6: ఇరాన్ ప్రధాని జనరల్ ఫజ్లుల్లా జాహేదీ రాజీనామా ఇచ్చారు. ఆయన స్థానే హుస్సేన్ అలా ప్రధాని అయారు. జాహేది చికిత్సనిమిత్తం జర్మనీ వెడుతున్నారు.

టెన్సింగ్ నార్కే స్వీయ చరిత్ర

డార్జిలింగ్, ఏప్రిల్ 6: హిమాలయ విజేతలు టెన్సింగ్ నార్కే స్వీయ చరిత్ర వచ్చే మాసం లండన్లో ప్రచురణ అవుతుంది. ఈ పుస్తకానికి 'ఎవరెస్ట్ మైనస్టీ- టెన్సింగ్ స్వీయచరిత్ర' అని పేరు వుంటుంది. టెన్సింగ్ వచ్చే అక్టోబర్ లో లండన్ వెడతారట.

అసియా ఆఫ్రికా మహాసభ

దక్షిణాఫ్రికా ప్రజా నాయకుల విశ్వాసం

కేప్‌టౌన్, ఏప్రిల్ 6: బాండుంగ్‌లో జరుగుతున్న ఆసియా ఆఫ్రికా సభవల్ల ప్రపంచంలో శాంతిమండలమూ, స్వాతంత్ర్య మండలము విస్తరించగలదన్న ఆశేను నేడు దక్షిణ ఆఫ్రికా ప్రజానాయకులు వ్యక్తంచేశారు. ఈ సభయొక్క విశిష్టతను, గొప్పతనాన్ని ఆఫ్రికా జాతీయకాంగ్రెస్ మహాసభ, దక్షిణాఫ్రికా, భారతీయ కాంగ్రెస్ మహాసభ నాయకులు నేడు ఉగ్గడించారు. ఈ సభ మూలంగా ఆసియా ఆఫ్రికాలలో బహుళజనంలో ఉత్సాహం కలకాలగలదని వీరు అన్నారు.

ఆఫ్రికా జాతీయమహాసభ తాత్కాలిక కార్యదర్శి శ్రీ ఆలివర్ తాంబో పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ, ముందువచ్చే మంచికాలానికి ఈ సభ దారి చేస్తున్నదనవలె కన్పిస్తున్నదన్నారు.

బర్మా ప్రధానమంత్రి ఊను రంగూన్‌లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇదే భావాన్ని వ్యక్తం చేశారు. ఆసియాలో శాంతి మండలం విస్తరణకు తాను ఇతోధికంగా కృషి చేయగలనని, ఈ విషయమై తాను చౌ ఎన్ లైతో గూడా మాట్లాడలచుకున్నానని చెప్పారు.

శ్రీ ను పంచశీలా విధానంలో తనకు ఉన్న విశ్వాసాన్నిగూర్చి పునరుద్ఘాటన చేశారు. బాండుంగ్‌లో దీన్ని ఎవరన్నా కదిపితే, తాను బలపరుస్తానని గూడా చెప్పారు. ఇండియాలో ఉండగా తాను ఈ బాండుంగ్ సభ ఎజెండాను గురించి నెహ్రూతో చర్చించలేదని, అసలు ఇంకా ఎజెండా నిర్ణయం కాలేదని ఆయన యీ సందర్భంలో వెల్లడిచేశారు.

కేప్‌టౌన్‌లో పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ శ్రీ తాంబో యీ బాండుంగ్ వైశిష్ట్యాన్ని గురించి మాట్లాడారు. ఈ సభ ఏర్పాటు చేస్తున్న దేశాలు, అందులో పాల్గొంటున్న దేశాలు చాలాకాలంపాటు పాశ్చాత్య రాజ్యాల అధికారానికిలోనుగి వుండి అవమానాన్ని, కసాన్ని భరించి స్వతంత్రం అయినట్టి దేశాలు. అందువల్ల వారికి ఇంకా అటువంటి స్థితిలోవున్న వారి సంగతి బాగా అర్థం అవుతుంది. వారి విముక్తికోసం వీరు కృషి చెయ్యగల్గుతారు. అదీ కాక ఈసభ ఇండోనీషియాలో జరగడం మరీ విశిష్టంగా వుంది. ఎందుచేతనంటే కేప్ రాష్ట్రంలో వున్న వారంతా ఇక్కడనుంచి వచ్చినవారే. ఇండోనీషియాను దెచ్చివాళ్లు ఆక్రమించుకున్న తర్వాత వీరి పూర్వీకులను బానిసలక్రింద తెచ్చి ఇక్కడ అమ్మారు. ఇక్కడ దెచ్చివారు వారినికొన్నారు. ఇప్పుడు ఆ దెచ్చివారి వారసులు, ఇతరులై తెల్లవాళ్లు ఇక్కడ యజమానులుగా తమ్ము తామే ప్రతిష్ఠించుకున్నారు అని ఆయన అన్నారు.

పట్టపగలు 10 వేల రూపాయల అపహరణ

నాగపూరు, ఏప్రిల్ 7: నిన్న మహారాష్ట్రం బ్యాంకు వెలుపల నగరంలోని ఒక కంపెనీ నౌకరువద్దవున్న 10 వేల రూపాయిలను అపహరించారని నగర పోలీసులకు ఫిర్యాదు అందింది.

ఈ నౌకరీ చెక్కును డబ్బుగా మార్చుకుని, దానిని ఒక పంచిలోపెట్టి తన సైకిల్ వెనక వ్రేలాడగట్టాడు. వెనకనుంచి యెవ్వరో వచ్చి దాన్ని లాక్కుపోయారట.

చోడాక్ గ్రామపటేల్ అపాయిత్యం

సావంతవాడి, ఏప్రిల్ 7: భారతత్రివర్ణపతాకను ఎగురవేయ బోతుండగా సాంబామదీల్కర్ అనే ఒకాయనను చోడాన్ గ్రామంలో ఆ గ్రామ పటేల్ కాల్చివంపివట్లు ఇవాళ ఇక్కడికి వర్తమానం వచ్చింది. అతడప్పుడే ప్రజ్ఞన్నుడై పోయాడట.

హైదరాబాదులో కాన్సర్ ఆస్పత్రి

భారత సంఘసేవా సభ సహాయం

హైదరాబాదు, ఏప్రిల్ 7: హైదరాబాదు ప్రభుత్వంవారు ఇవాళ భారత సంఘసేవా సభ హైదరాబాదుశాఖ వారినుంచి ఒక కాన్సరు ఆస్పత్రినీ, ఒక రేడియం ఇన్‌స్టిట్యూటునూ కానుకగా స్వీకరించారు.

ఈ సంస్థ ప్రస్తుతం నిలోఫర్ ఆస్పత్రి పరిసరంలో సంఘసేవా సభవారు విరాళాలుగానూ, ఇటీవల నడిపిన ఒక రాఫిల్ (లాటరీ) మూలంగానూ వసూలుచేసిన మొత్తాలతో నిర్మాణమందున్నది. ఈ మూడంతస్తుల మేడలో 250 మంచాలతోటీ, డబ్బు కట్టేవార్డులతోటీ ఒక కాన్సరు ఆస్పత్రి నెలకొల్పబడుతుంది. దానికి అనుబంధంగా ఒక రేడియం ఇన్‌స్టిట్యూటుకూడ ఉంటుంది.

ఇందుకు కావలసిన సామగ్రి సరంజామాలోనం అప్పుడే ఆర్డర్లు వెళ్ళాయి. అందులో కొంత రేడియం సరుకు అప్పుడే బొంబాయికి వచ్చి చేరిందికూడాను. భారతదేశంలోకెల్లా ఇది రెండ కాన్సరు ఆస్పత్రి.

లాంఛన ప్రాయమైన అప్పగింతమహోత్సవం ప్రపంచారోగ్య దినమైన నేడు యథావిధిగా జరిగింది. భారత సంఘ సేవాసభ హైదరాబాదుశాఖ అధ్యక్షుడు నవాబ్ మెహిదీనవాజ్ జంగుగారు (ఆరోగ్యమంత్రి) ఈ సంస్థను పబ్లిక్ వర్క్సుమంత్రి డా. జి. యస్. మేల్కోటేగారికి అప్పగింత పెడుతూ, ఈ ఆస్పత్రి పురోభ్యుదయానికి ఆర్థిక స్తోమతు కల్పించే విషయంలో భారతి సంఘసేవాసభ ఇంతలో విరమించుకోక యథాప్రకారం కృషి కొనసాగిస్తూనే ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ అప్పగింత మహోత్సవానికి ముఖ్యమంత్రి మక్కపట్టరావుగారూ, ఇంకా పలువురు ప్రముఖులూ హాజరైనారు.

రేపల్లె తాలూకాలో మశూచి వ్యాప్తి

రేపల్లె, ఏప్రిల్ 5: రేపల్లెతాలూకాలో పెక్కుగ్రామాలలో మశూచి వ్యాపించింది. ఇంకొల్లువారి పాలెంలో ఇద్దరు, మంత్రిపాలెంలో ముగ్గురు కైలేపల్లిలో యిద్దరు మరణించారు. ఆరోగ్యశాఖవారు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

ఫ్యాక్టరీ యజమానుల చర్యలు

చెరుకు పంటదారుల నిరసన

హైదరాబాదు, ఏప్రిల్ 6 గానుగాడడానికి చెరుకు తీసుకొనే విషయంలో నిజాం సందదార ఫ్యాక్టరీ యజమానులు భారీ ఉత్పత్తిదార్లకు ప్రాముఖ్యం యివ్వటమన్నందుక

గంటల పంచాంగం

శ్రీ మన్మథ సం॥ చైత్ర బ॥ ద్వితీయ 1955 సం॥ ఏప్రిల్ 9 శనివారం

బ॥ ద్వితీయ 15-32 స్వాతి 16-24 వర్జ్యం 22-39 ల 24-26 కు.

బ॥ తృతీయ ఏప్రిల్ 10 ఆదివారం

బ॥ తృతీయ 17-49 విశా 19-13 వర్జ్యం 23-44 ల రా 1-32 కు.



ఒక లేయని యొవరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
హారుబట సవిసేయుటనికి
పరాయణము పరమదర్మవథములకెల్లన్
(మహాభారతము

శ్రీ మన్మథ సం॥ చైత్ర బ॥ ద్వితీయ

శనివారం

పోర్చుగల్ విధానం

కాలగతిని కానలేనివారు కాలప్రవాహంలో కొట్టుకుపోక తప్పదు. ఏ దేశచరిత్రను పరిశీలించినా ఈ సత్యం స్పష్టంగా కన్పిస్తుంది. మహా సామ్రాజ్యాలు రెప్పపాటు కాలంలో నామరూపాలు లేకుండా పోయినవి. సార్వభౌములు సింహాసనం వదలి వెళ్ళిపోయినారు. ప్రజా పెల్లువను నిరోధింపగల శక్తి రాజులకు, రారాజులకు కూడా లేదు.

అధికారాన్ని భారతీయులకు అప్పగించి వైదొలగి పోతున్న బ్రిటిష్ వారు ఈ సత్యాన్నే నిరూపించారు. బ్రిటిష్ వారు వెళ్ళిపోయి సరిగ్గా ఏడేండ్లు తమ 'స్థావరాలు' తమకేసని, ఫ్రెంచి వారు తమ భాగాలని పట్టుకున్నారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని ఆ విధంగా ఈ సమస్యను పరిష్కరించుకున్నారు చివరికి ఈ సమస్య సవిభంగా పరిష్కారమైనందుకు అందరికీ తెలిసిన విషయమే. బ్రిటిష్ వారు, ఫ్రెంచి వారు గ్రహించిన విషయాలను పోర్చుగీసువారు గ్రహించలేక పోవడానికి కారణం ఏమిటి?

భారతదేశం, వాస్కోడిగామా ప్రప్రథమంగా చూచినప్పుడు ఏ స్థితిలో వున్నదో ఇప్పటికీ అదే స్థితిలో వున్నదని పోర్చుగీసు అధికారులు భావిస్తున్నారు పోర్చుగల్‌కు ప్రజాస్వామికం అంటే ఏమిటో ప్రజాభిప్రాయం అంటే ఏమిటో తెలియదు. పశ్చిమ యూరప్‌లో జర్మనీ, ఇటలీలు నియంతృత్వం నుంచి విముక్తిపొందినా, నియంతృత్వ విధానాలను వంరక్షిస్తున్న మరి రెండు రాజ్యాలున్నవి. అవి స్పెయిన్, పోర్చుగల్. ఫ్రాంకో స్పెయిన్‌కు, సాలజార్ పోర్చుగల్‌కు ఏమీ తేడా లేదు. నియంతృత్వాధికారాన్ని చలాయిస్తున్న సాలజార్ ప్రభుత్వం గోవా ప్రజల అభిమతాన్ని తెలుసుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించలేదు. ఇప్పటికి రెండు సంవత్సరాలుగా గోవాలోని భారతీయులు స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్నారు. భారత దేశంలోని ఫ్రెంచి స్థావరాలు భారత దేశంలో చేరిపోయినట్లే పోర్చుగీసు స్థావరాలుకూడా భారత దేశంలో కలిసిపోవాలని వీరు కోరుచున్నారు. ఈన్యాయమైన తమ కోర్కెలను వెల్లడి చేసినవారిని పోర్చుగీసు అధికారులు వివరించడానికి వీలు గానంతగా హింసిస్తున్నారు. ఎందరో దేశభక్తులను నిర్బంధించారు. విచారణ జరపరు. నేరారోపణ చేయరు. పోర్చుగీసు కారాగారాల్లోని పరిస్థితులు దుర్భరంగావున్నట్లు చెరసాలలనుంచి వచ్చినవారు ప్రకటించారు.

ఈ వారంలో పరిస్థితులు తిరిగి అధ్వాన్నమైనట్లువార్తలు వస్తున్నవి. నవంత్ వాడీ సమీపంలో భారతీయ పతాకాను ప్రతిష్ఠించడానికి ప్రయత్నించిన వానిని కాల్చివేయడం ఏ మాత్రం నాగరికతవున్న ప్రభుత్వమూ చేయనిపని. పోర్చుగీసు స్థావరాల్లో సైనిక విన్యాసాలు, సైన్యాల కేంద్రీకరణ చాలా కాలంగా జరుగుతూ వున్నది. భారత దేశంతో యుద్ధం ఎప్పుడా అన్న ధోరణిలో సన్నాహాలు చేసుకు సిద్ధంగా వున్నట్లు కన్పిస్తున్నది.

బలప్రయోగంవల్ల ప్రజాయుద్యమాన్ని అణచివేయడం వల్ల పోర్చుగీసువారు ఈ స్థావరాలపై తమ అధికారాన్ని నిలుపుకోలేరు. ఈ స్థావరాలు భారత దేశంలో లీనమైపోవడం ఖాయమే. ఆ విషయంలో సందేహం లేదు. ఈ విషయాన్ని పోర్చుగీసు అధికారులు గ్రహించి వ్యవహరిస్తే ఈ రెండు దేశాలమధ్య మైత్రి ఏర్పడ్డానికి ఇప్పటికైనా అవకాశం వుంది.

ద్వితీయ ప్రణాళిక: ప్రజా సహకారం

మంత్రి శ్రీ సంజీవయ్య అభ్యర్థన

కర్నూలు, ఏప్రిల్ 7: "ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో, ప్రజల సహకారాలు వుంటే అద్భుత ఫలితాలను సాధిస్తాము. కనుక మనిషి ఉత్సాహములో కొత్తదితులో యీ ప్రణాళికలను జయప్రదం చేయడానికి కృషి చేయాలి. విద్యార్థులు దేశభక్తిపరులై నిర్మాణాత్మక కృషిలోనూ, విద్యాభ్యాసములోనూ హెచ్చు శ్రద్ధ ప్రదర్శించాలి." అని ఆంధ్ర ప్రభుత్వ సహకారశాఖామంత్రి, శ్రీ డి. సంజీవయ్య నిన్న సాయంత్రము మద్దికెర గ్రామంలోని కె. వెంకటరెడ్డి హైస్కూలు వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ ఉద్బోధించారు.

స్కూలు తరఫున హెడ్మాష్టరు తిప్పయ్యగారు, స్థానిక కాంగ్రెసు వారు, పౌరులు, మంత్రిగారికి సన్మాన పత్రాలు సమర్పించారు. స్కూలు భవనాలను గూర్చి స్థానిక అభివృద్ధి స్కీముల క్రింద స్థానికులు పదివేల రూ.లు ఇస్తే ప్రభుత్వము పదివేలు ఇవ్వగలదన్నారు. స్థానిక అసుపత్రిని స్వాధీనము చేసుకోవాలనే విషయము, మద్దికెరనుంచి కప్పాపురం రసాలు వేయాలనే విషయము స్కూలు లేబొరేటరీని వృద్ధిచేయాలనే విషయము, మంత్రివర్గము, ప్రభుత్వంవారు సానుభూతితో ఆలోచించగలరు అని మంత్రిగారు సమాధానమిచ్చారు.

వినోద ప్రదర్శన అనంతరము, విందు జరిగింది. రాత్రి ఒంటిగంటకు మంత్రిగారు రాజధానికి తిరిగివచ్చారు.

హిందూ మైనర్ల సంరక్షత్వంలో మత విషయమైన క్లాజుకు స్వస్తి

సంరక్షకుల హక్కులలో కూడా మార్పు: రాజ్యసభలో చర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: హిందూ మైనర్ల సంరక్షత్వం బిల్లును జాయింటు సెలెక్టుకమిటీవారు సిద్ధంచేసిన దానిలో రెండు పెద్ద మార్పులనుచేసి నేడు రాజ్యసభలో ఆమోదించారు.

ఈ బిల్లునుగూడా ఆ సవరణలను గూర్చి సుదీర్ఘమైనచర్చ జరిగినందువల్ల సభవారికి ప్రెసిడియమ్ నివేదికను చర్చించే అవకాశం నేడు బల్లకాదు. అయినా సమాచారమంత్రి డాక్టరు కేస్కర్ ఆ కమిషన్‌ను చర్చకు పెడుతూ తీర్మానాన్నిమాత్రం ప్రతిపాదించి, తక్కిన కొమాటాన్నంతా అనంతరదివానికి వాయిదా వేసుకున్నారు. ఈ నివేదికనుగురించి రెండు రోజుల పాటు చర్చ జరిపించగలమని సభాధ్యక్షులుగావున్న డిప్యూటి చైర్మన్ శ్రీ కృష్ణమూర్తిరావు హామీ ఇచ్చారు.

పోతే హిందూ మైనర్లు సంరక్షత్వం బిల్లులో మైనర్ల మతాన్ని గూర్చివున్నకొన్ని నిర్బంధాలను రాజ్యసభవారు నేడు తొలగించారు. సెలెక్టుకమిటీవారు నివేదించినప్రకారం బిల్లులో మైనరుబౌరుసుడైనట్లయితే తండ్రిమతంలోను, అక్రమసంతానంఅయితే తల్లిమతంలోను గార్డియనులచేత పోషింపబడాలనివుంది. రాజ్యసభవారు ఒక సవరణతో, ఈ మతానికి సంబంధించిన నిర్బంధాలను బిల్లులోంచి తొలగించివేశారు.

ఈ బిల్లులోచేసిన రెండో పెద్ద మార్పు సహజసంరక్షకులకు సంబంధించింది. సెలెక్టుకమిటీవారు నివేదించిన ప్రకారం కొంచెం కిష్టమరంగా వున్నాయి. సభవారు ఈ హక్కులకు సంబంధించి, శ్రీ దాసప్పచెట్టిన సవరణను ఆమోదించి, మైనరు స్థిరాస్తిని కవులుకుఇవ్వడం అదిగాగల విషయాలలో ఆ సంరక్షకుని హక్కులను కొంతవరకునియమించారు. అట్టి ఆస్తిని ఈ సంరక్షకుడు సంవత్సరాలకన్నా ఎక్కువ కవులుకు ఇచ్చేందుకు వీలులేదని నిర్ణయించారు. అయితే ఈ పని చెయ్యడానికి సంరక్షకుడు కోర్టుకు పోనక్కరలేదు. ఇంతమేరకు ఆ హక్కులమీదవున్న నిర్బంధాలను తొలగించారు. బిల్లులోవున్న ప్రకారం అయితే, ప్రతి ఒక్క పనికి సంరక్షకుడు కోర్టుకు పోవలసివుంది.

పాతపట్టణంలో ఇరిగేషన్ సౌకర్యాలు

శాసనసభ్యుని విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 7: పాత పట్టణం ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేయుంచే విషయం గురించి తగు శ్రద్ధ వహించవలసినదిగా అధ్యర్థిస్తూ శాసనసభ్యుడు లుకలూపు లక్ష్మీనరసిమ్హారావు ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారి కొక విజ్ఞప్తి సమర్పించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను మరమ్మత్తు చేయించవలసినదిగా కూడా ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు.

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం

వచ్చే సమావేశం ఢిల్లీలో జరపాలని నిర్ణయం

టోకియో, ఏప్రిల్ 7: ఆసియా దూరప్రాచ్య ఆర్థిక మహాసభ వచ్చే వార్షిక సమావేశాన్ని తమ దేశంలో జరపవలసిందిగా ఇండియా అందిచ్చిన ఆహ్వానాన్ని సమితి తాలూకు ఆ సంఘంవారు ఆమోదించారు. ఈ ఆహ్వానాన్ని ఇండియా తరఫున జపానులో జరుగుతున్న ఈ సభకు పోయిన శ్రీ కర్మార్కర్ అందజేశారు. ఈ సభను వచ్చేఏడు ఢిల్లీలో గాని, బెంగుళూరులో గాని జరపవలసిందిగా ఆయన కోరారు. అయితే ఈ స్థలం విషయమై గాని, అది జరిగే తేదీని గురించి గాని ఇంకా తుది నిర్ణయం జరగలేదు. రష్యా ప్రతినిధి మెష్నికోవ్ గూడా ఒకసారి ఈ సభను తమదేశంలో జరపవలసిందిగా కోరగలమని అన్నారు. అందుకు తగిన పరిస్థితులు ఏర్పడగానే ఆ ఆహ్వానాన్ని అందజేస్తామన్నారు.

ఈ సభవారు నేడు ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నివేదికను వీరు సమితి ఆర్థిక సాంఘిక సంఘంవారికి సమర్పిస్తారు. ఈ సంఘం వచ్చే జూలైలో జెనీవాలో కలుసుకుంటుంది.

ఈ నివేదికను గూర్చి జరిగిన చర్చలో అప్పనీస్తాన్ ప్రతినిధి పాక్ ప్రతినిధి ఈప్రాంతపు సాంఘంఅధ్యక్షుడుగా తిన హోదాను కూర్చినియోగం చేశాడని, ఈ సంఘం తాలూకు దేశాలలో రైల్వే రేట్లను గురించిన ప్రస్తావన ఈ రిపోర్టులోకి ఎక్కకుండా చేశాడని ఆరోపణ చేశారు. అప్పనీస్తాన్‌కు రావలసిన సరుకులు, అప్పనీస్తాన్ నుంచి పోవలసిన సరుకులు అన్నీ పాక్ దేశంగుండా వెళ్లాలి. పాక్ రైళ్లు ఎక్కువ రేట్లు పుచ్చుకుంటున్నాయి అని గూడా ఆయన అన్నారు. పాక్ ప్రతినిధి అఫ్ఘన్ ప్రతినిధి ఈ ఆరోపణలను ఖండిస్తూ ఆయన మాట్లాడిందంతా చెత్త అన్నారు. కాని ఈ ఆర్థిక సంఘం కార్యదర్శి ఈ రేట విషయం పరిశీలించవలసి వున్నదని, అందుకు తగిన నిబ్బందిని ఏర్పాటు చేసి, ఆ పరిశీలనను జరపించగలమని హామీ ఇచ్చారు.

ఆర్థికకమిషన్ ఢిల్లీలో సమావేశం

టోకియో, ఏప్రిల్ 7: ఐక్యరాజ్యసమితి ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక కమిషనుసభ ఈవేళ యిక్కడ సమాప్తమైంది. వచ్చే వార్షిక సభి 1956 ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

ఇండియాకి దగ్గరదారి కనిపెడదామని బయలుదేరిన కొలంబస్ అమెరికాని కనుక్కొన్నాడు. అలాగే కన్యాశుల్కం తెలుగునేల చేశాడని అనుమానించబడుతున్న గోమఠం శ్రీనివాసాచార్యులుగారిని గురించి చాలా గమనించదగ్గ వివరాలు తెలియవస్తున్నవి.

మార్చి పదమూడవ తారీఖు ఆంధ్రపత్రికలో జయంతి కుమారస్వామిగారు తమ సందేహాన్ని వెలిబుచ్చి దాకా అసలు గోమఠం శ్రీనివాసాచార్యులు అనే వ్యక్తి ఉండేవాడని రమారమి ఎవరికీ తెలియదు. ఆ తరువాత అతడి గురించి ఒక్కొక్క టే వివరాలు తెలుస్తున్నవి.

గోమఠం శ్రీనివాసాచార్యులుకన్యాశుల్కాన్ని అప్పారావుగారి ఆంగ్ల రచన నుండి అనువదించినట్లు శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రిగారి ద్వారా తెలుస్తున్నదని జయంతి కుమారస్వామిగారు తెలియచేశారు శ్రీనివాసాచార్యులుగారి గురించి అప్పారావుగారి డైరీలలో పరిశోధించాను. అప్పారావుగారికీ ఆచార్యులుగారికీ స్నేహం లేకపోతే అసలు అనువాదం చేయడం అన్నది బొగదనే అభిప్రాయంతో ఆపరిశోధన చేశాను. దానివల్ల తెలియవచ్చిన వివరాలను మార్చి 25 వ తేదీ ఆంధ్రపత్రికలో తెలియచేశాను.

అప్పారావుగారికీ శ్రీనివాసాచార్యులుగారికీ మంచి స్నేహం ఉంది. శ్రీనివాసాచార్యులుగారికీ నాటకాలకంపెనీలలో మంచి పేరుకుబడి ఉంది. ఆయన మంచి పాటగాడు. అప్పారావుగారూ ఆచార్యులుగారూ చెన్నపట్టణంలో కన్యాశుల్కం ప్రథమ ప్రచురణకు పూర్వం సాయిలా పాయిలాగా తిరుగుతూ ఉండేవారు. పుస్తకాలు కలిసి చదువుకొనేవారు.

పై విషయాలను మాత్రమే నేను అప్పారావుగారి డైరీలనుండి సేకరించగలిగాను. మార్చి 25 వ తేదీ ఆంధ్రపత్రికలో పాఠకులకు తెలియచేయగలిగాను. ఆ తారీఖు తరువాత మార్చి 27 వ తేదీ ఆంధ్ర పత్రికలో శ్రీ వసంతరావు బ్రహ్మజీరావుగారు, శ్రీ గిడుగు వేంకటసీతాపతిగారు వరుసగా లేఖలు ప్రచురించారు. వీరిద్దరి లేఖలవల్ల శ్రీనివాసాచార్యులు గారికి తెలుగు ఆటేరాదని తేలింది. (వారికి) "తెలుగుభాషా పాండిత్య మున్నట్లు నేను వినలేదు. వారు 'మద్రాసీల' అరవ తెలుగే మాటలాడేవారు. అటువంటివారు కష్టపడి తెలుగుభాషా పాండిత్య మలవరచుకొని కావ్యభాషలో గ్రంథరచన సాగించడం సాధ్యంకాగలదుగాని వాడుకభాషలో ప్రాంతీయ భాషను కన్యాశుల్కంవంటి సాంఘిక నాటక రచన సాగించడమంటే అసాధ్యం, అని సీతాపతిగారు వ్రాశారు. సీతాపతిగారు శ్రీనివాసాచార్యులు గారిని ఎరుగుదురు". పెద్దవాడైనా తిరువాత వారిని చెన్నపట్టణంలోకూడా చూచాను అని వారు వ్రాశారు.

శ్రీ బ్రహ్మజీరావుగారు కూడా ఆచార్యులవారి సమకాలీకులలో సజీవులైన వారి సాక్ష్యంతో సీతాపతిగారి అభిప్రాయములతో ఏకీభవించే విషయములనే వ్రాశారు.

అయితే శ్రీ నిడదవోలు వెంకటరావుగారు మట్టకూ గోమఠం శ్రీనివాసాచార్యులుగారే కన్యాశుల్కం తెలుగు నేత చేశారని మార్చి ఇరవై అయిదో తారీఖు ఆంధ్రపత్రికలో వ్రాశారు. తమవాదం గురించి "ఇంకను వివరము" కావలసినవారు శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారికి స్వయముగా గాని ఉత్తర ప్రత్యుత్తరముల మూలముగా గాని వ్రాసి తెలుసుకొనవచ్చునని" వ్రాశారు.

సత్యం ఏమిటో తెలుసుకొందామని "ఇంకనూ వివరములు" కావాలని నేనూ నా స్నేహితుడు జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, శ్రీ వావిళ్ళవారిని మార్చి నెల 31వ తారీఖునవల్లికలుసుకొన్నాం నిజమేమిటో బయట పెట్టమని ప్రార్థించాం. వావిళ్ళవారు తమకు తెలిసిన సంగతులన్నింటినీ ఒక వ్యాసంద్వారా తెలియచెప్తామని మాతో చెప్పారు. పారిదగ్గర ఎన్నో లిఖితపూర్వకమైన సాక్ష్యాలున్నాయట! వాటిని శ్రీ వావిళ్ళవారు త్వరలో బయట పెడతారని నమ్ముతున్నాం.

గోమఠం శ్రీనివాసాచార్యులు గారికి కన్యాశుల్కం రచనలో భాగం ఉన్నట్టు స్వయంగా గురజాడ అప్పారావుగారే చెప్పినట్టు వావిళ్ళవారు మాకు చెప్పారు. అప్పారావుగారు దురదృష్ట వశాత్తు అనారోగ్య బాధితులు. వారి కాంట్లో బాగుండిన ప్పుడు విశాఖపట్నంలో ఉండే అప్పల నరసింహులు వాయుడు అనే డాక్టరుగారు అడపాదడపా విజయనగరం వెళ్ళి అప్పారావుగారికి వైద్యం చేస్తూఉండేవారట. మీరు విశాఖపట్నం వచ్చిఉండరాదా అని డాక్టరు నాయుడు గారు చెప్పగా అప్పారావుగారు సరేనని విశాఖపట్నం వెళ్ళి కొన్నాళ్ళు అక్కడే ఉన్నారట. అప్పుడు వారితో పాటు గోమఠం శ్రీనివాసాచార్యులుగారు వావిళ్ళవారూ కూడా విశాఖపట్నంలోనే ఉన్నారట.

ఆరోజుల్లో విశాఖపట్నానికి బంగాళీలు వచ్చిపోతూ ఉండేవారట. అలా వచ్చేవాళ్ళలో అమృతబజారు పత్రిక సంపాదకుడు శ్రీ మోతీలాల్ ఘోషుగారొకరు. శ్రీ మోతీలాల్ గారిని కలుసుకొన్నప్పుడు అప్పారావుగారు శ్రీనివాసాచార్యులు గారిని సరిచయంచేసి, కన్యాశుల్కం ఆచార్యులు గారి తెలిగింపని చెప్పారట. శ్రీ ఘోషు ఆ తరవాత అమృతబజారు పత్రికలో ఒక నోటు వ్రాశారట. అప్పారావుగారిని కలకత్తా పిలిపించి 'హిందూ గ్రేస్ ది డ్యూక్ ఆఫ్ బక్కింఘాం అస్ ఛాండాస్ (His grace the Duke of Buckingham & Chandas) అను నాంగ్లేయ ప్రభువు వారు సంస్కృతి నాటకమును జూడవలయునని స్వాభిలాష దెలిపినందున వారు సభానాయకులైయుండి, కీర్తిశేషులైన హిస్ హైనెస్ శ్రీ విజయనగర మహారాజులుంగారగు శ్రీమదానంద గజపతి మహాప్రభువువారును, అపుడు కౌన్సిల్ మెంబరుగానుండిన ది ఆనరబిల్ కార్నెకల దొరవారును, మఱికొంద ఆంగేయదొరలును, చెన్నపురి మహిళాజన మహాజనము వారిలో పనేసలును సభి సలంకరింప, స్వయమేదుష్యంతిభూమికనువహించి, 1880 సంవత్సరమునవంబరుమాసములో శాకుంతలమును ప్రయోగించినవాడును, ఆ నాటక ప్రయోగము మిగుల నాహ్లాదకరముగ నుండినందున లెగవర్నరు వారివలనను మహారాజువారి వలనను కౌన్సిల్ మెంబరువారి వలనను, ఆంగ్లేయ దొరలవలనను 'ది ఇండియన్ గారిక్ (Indian Garric) అను పట్టముంబొందిన వాడును, హరిశ్చంద్రోపాఖ్యానము, ఆంగ్లేయ భాషలో నాటకముగ రచించి స్వయమే హరిశ్చంద్ర భూమికను వహించి యిరువది సంవత్సరములకు మునుపు గవర్నరుగా నుండిన లార్డ్ వెన్‌లాక్ (Lord Wenlock) వారి యెదుట ప్రయోగించినవాడును, ఈచెన్నపురి రాజధానిలో నాటక ప్రయోగపితా మహుడును ఖ్యాతి బొందినవాడునగు-

గోమఠము, సి. వి. శ్రీనివాసాచార్యుడు రచియించినది,

పై విషయాలు తెలుగులోనే ఉన్నవి. తరువాత "గంధర్వరాజ ఆముఖమ్" అని ఇంగ్లీషులో శ్రీనివాసాచారిగారే తో లిపలకు వ్రాశారు. ఇంగ్లీషు పీఠికను వ్రాసిన సి. ఆర్. శ్రీనివాసయ్యంగారి గురించి తెలుగు పీఠికను వ్రాసిన వేదంవెంకటాచలయ్య గురించి వ్రాసి, తమకు తో డ్పడిన తిదితిరులకు కృతజ్ఞత తెలియచేశారు.

శ్రీనివాసా చార్యులగారి గురించి సి. ఆర్. శ్రీనివాసయ్యంగారు చాలా విపులంగా వ్రాశారు. దానిని నేను తెలిగించాను. అందులోని 'భాగాలను పొందు పరుస్తున్నాను.

"ఎంతెవా అసమగ్రమేగానీ పాఠకుడికి పరిచయం చేయడానికి నాకు అవకాశం ఆనందం కలిగించే ఈనాటకాన్ని రచించిన ఉభయ వేదాంతప్రవర్తక జి. సి. వి. శ్రీనివాసాచార్యులగారు భూత భవిష్యత్వర్తమాన మధ్యనున్న అనుబంధ చిహ్నములను దగినవారిలో చాలా అరుదైన వారున్నూ, గడిచిన శాలు సుతరాలవిజ్ఞానాన్ని అభ్యుదయాన్నీ తమలో సంతీప్తం చేసుకొన్న వారున్నూ, గతించిన శతాబ్దపు బలభిధ్యోవిదులో దంగల్పటు జిల్లాలో జన్మించి, అందు బాటులో ఉన్న విద్యావిధానపు గానుగమరలోపడి ఆఖరికి గౌరవించదగ్గ ఉపాధ్యాయ వృత్తిలో చేరి టందుకు విధి లాక్కొని వలితే చెన్నపట్నానికి చేరారు. ఆక్స్‌ఫర్డు ఎం. ఏ. పట్టధ్రులైన పశేలుగారు బొంబాయినుండి చెన్నపట్నానికి తీసుకొనివచ్చిన ఒరిజనల్ పార్సీ విక్టోరియా థియాట్రికల్ ట్రూపువారి నాటకాలని సందర్శించిన ప్రేక్షకుడిగా శ్రీనివాసాచారిగారికి నాటకరంగంతో ప్రథమ పరిచయం కలిగింది. ఆ నాటకాలను చూశాక ఆచార్యులుగారు ఉత్తేజితులై విద్యావంతులు ఉత్సాహవంతులు అయిన యువకులను తిమతో కూడగట్టుకొని మిదట "ఓరియంటల్ డ్రామటిక్ కంపెనీ స్థాపించగలిగాడు."

"ఆరోజుల్లో ప్రముఖులైన విద్వాంసుల, సంస్కృతి పండితుల సానుభూతి సహకారాలనేగాక విద్యాశాఖ డైరెక్టరు కర్నల్ మేక్డోనాల్డు, గౌ॥ శ్రీ రామయ్యంగారు సి. యస్. ఐ. ఘ. డ్యూక్ ఆఫ్ బక్కింగ్‌హాం అండ్ ఛాండాస్ ప్రభువు, సర్ మాంట్ స్యువర్టు ఏలిఫెన్‌సన్, గ్రాంట్ డఫ్. మిదరాన్ గవర్నరుగారైన లార్డు జన్‌లాక్, గౌ. మిస్టర్ కౌర్నెకల్, తిరువాన్కూరు మహారాజా, విజయనగరం మహారాజా మొదలైనవారి ఆదరాభిమానములను సంపాదించడంలో ఆచార్యులుగారు విశేషంగా అదృష్టవంతులు."

"డ్యూక్ ఆఫ్ బక్కింగ్‌హాం ప్రభువువారు ఆచార్యులవారి అభినయ చాతుర్యాన్ని, వారికి 'ఇండియన్ గారిక్' అనే బిరుదప్రదానం చేయదగినంతగా మెచ్చుకొన్నారు. రాష్ట్రం తమపాలనాధీనమైన దన్న కళ కొన్నితో లగించి వేయడానికి రాజధానిలోని విగ్రహశిల్పులూ, తాము ఈ మధ్య పీఠించిన సంస్కృతి నాటకాలూ చాలవని అనేక బహిరంగ సభలలో ఆచార్యులవారి ప్రశక్తి తెచ్చి బక్కింగ్‌హాం ప్రభువువారు కొనియాడుతూ ఉండేవారు."

"వలితకళలలో విశేషప్రావీణ్యం గల విజయనగరం మహారాజావారు (ఇండియా దేశపు నవమన్మథుడు) మన ఆచార్యులవారికి ఆశ్రయమిచ్చి తమ ఆస్థానంలోని శోభాయమాన విద్వదలంకారులలా చేర్చుకొన్నారు. అవసానకాలమువరకు ఆచార్యులవారిని గౌరవమర్యాదలతో సత్కరించేవారు.

"విజయనగరం, చెన్నపట్నం, యింకా తదితర స్థలాల్లోనూ ఏర్పడిన ఆచార్యులవారి నాటకపు జట్లలో అనధికార సభ్యుడిగా పాల్గొనే అవకాశం ఉండడంచేత వాన్నే హీరులైన ఆచార్యులవారి గురించి, సటుడిగా నాటకకర్తగా వీరికి గల అపూర్వ ప్రావీణ్యాన్ని సప్రమాణికంగా నేను వివరించగలను. రాష్ట్రంలోని జేజేయ నాటకరంగాన్ని ఆయోమయ అవస్థలో, అతి హీనదశనుండి ఉజ్జ్వల ఉజ్జ్వల అవధిగమనితికి వీరు తీసుకురాగలిగారు."

"పట్టణంవల్లా బంగారము యేవీ వీరి చేతిలోపడి మన ప్రాచీన నాటకకర్తల మహాకావ్యాలు చెప్పుకోదగ్గ పొందతిన్నాని పొందాయి. ఆచార్యులవారు సంస్కృతి, ఆంధ్ర, ఆంగ్ల భాషలలో చక్కని విద్వాంసులు. నాటకశాస్త్రములో సిద్ధాంతాలపైనా ఉద్వేగాభినయాలపైనా శాస్త్రీయంగా చర్చించగల కోదిమంది నిజీవులైన ప్రాణమానికులలో వీరొకరు తెలుగువాట మొట్ట మొదటషేక్షియస్ పదాలను పాడి తెలుగువాళ్ళకి క్షేత్రయ్యను పరిచయం చేసిన వారు ఆచార్యులవారే. మాధుర్యం, స్థాయి, శరీరం, చెప్పినట్టు పలికే ఒడుపూ మొదలైన శుభలక్షణసమన్వితమైన గాత్రం వీరికుంది. ఇప్పటికీ ఎవధియ్యో పడిలో పడ్డా వీరి గానమాధుర్యం ఏమీ తగ్గలేదు."

"వీరు సంస్కృతి నాటకాలని సజీవశక్తిగా రూపొందించి, దేశంలోని ప్రజాజీవితాన్ని ఉన్నతిస్థాయికి తీసుకెళ్ళారు. అంతదాకా విసుగుపుట్టించేటట్లు పాడుతూ ఉండే నాటకంలోని శ్లోకాలకు సముచితి, సరళ, సమ్మోహన సంగీత స్వరకల్పన చేసిన వారిలో వీరే ప్రప్రథములు."

"దక్షిణ భారతి నాటక రంగపితామహులైన వీరికి" యిండియన్ గారిక్ అనే బిరుదు అక్షరాలా సరిపోతుంది. ఏమంటే వీరు అత్యంత ప్రతిభతో దుష్యంతి, పురూరవ, శ్రీరామ, అగ్నిమిత్ర హరిశ్చంద్ర భూమికలు, అన్నిటికన్నా గొప్పగా పెంకిపంతులు అనే ఫార్సులో పెంకిపంతులు పాత్రి మొదలైన ఎంతో కష్టమైన వైవిధ్యం గల పాత్రలని అమోఘంగా నటించేవారు. కలకత్తాలో ఖ్యాతిపొందిన ఎన్.ఆర్. అయ్యర్, లాంగ్మన్సు గ్రీను కంపెనీలో పనిచేసే దొరస్వామి అయ్యంగారు, ఆర్. రామమూర్తి, వి. వెంకటాచలయ్య మరిన్నీ వాళ్లాటి అనేకమందికి తరిఫీదు ఇచ్చి అభినయ విఖ్యాతి మార్గం పట్టించారు."

"వీరు ఇంగ్లీషు హరిశ్చంద్ర నాటకాన్ని విజయనగరంలోని జగన్నాథ విలాసినీ సభకోసం వ్రాశారు. ఈనాటకాన్ని విక్టోరియా మహారాణి వారికి అనుమతితో అంకితం ఇచ్చే అదృష్టం, అవకాశం గజపతి మహారాజుగారి అకాలమరణం వల్ల ఆచార్యులవారికి తప్పిపోయింది."

"మా ఇస్కూలు రోజుల్లోని ఫాథర్ విలియం లాగ ఆచార్యుల వారు ఇప్పటికీ ఆరోగ్యవంతంగా వున్నారు. 1897 లో ఆఖరిసారి వారు భవధూతి విరచితమైన ఉత్తర రామచరిత్రలో శ్రీరాముడిపాత్ర వేస్తే వారి అక్షీణమైన అనుభవశక్తులూ తమ ధ్యోతకమయ్యాయి."

"ఇందుమూలంగా నావల్ల పరిచయమవుతున్న ఈనాటకం వారి అల్లారుముద్దుపుత్రిక. ఇంతకు ముందు అతి ముద్దుపైన అనేకమూల్యమైన కావ్యాలు రచించడం చేత వయస్సు ముదురుతున్న కొద్దీ ఆచార్యులవారు పరిపక్వం అవుతున్నట్లు బుజువు అవుతున్నది."

".....యీ నాటకంలోని శైలి ప్రస్తుతం ఘనమైనగా పరిణమించిన అసభ్యవ్యావహారికంలోనూ కొక అర్థం కాని అధిక పాండిత్య ప్రకర్షతోటే కాకపోవడం గమనించతగ్గది. ఇది తేటగా, పాత్రోచితమైన శైలి."

"శ్రీ చాతుర్యం లేక శ్రీ సామాన్యం, విద్వత్తియం అనే మూడుతిరాలు, కమలాపహరణం, పెంకిపంతులు ప్రహసనం, విద్వాంసుడికీ రాజుకీ జరిగిన సమల్లాపభరితమైన వాదాన్ని పొందుపర్చే పండిత రాజసంవాదం, ఇంకా ఆంధ్ర, తమిళ, సంస్కృత ఆంగ్లేయభాషలలో రచించిన మనోహరమైన అనేక కృతులు మొదలైన కావ్యాలు నాటకాలు, కీర్తనలు ఈ డెబ్బయి ఎనిమిదేళ్ళలో ఆచార్యులగారు మనకు ప్రసాదించారు."

ఈ సుదీర్ఘమైన పీఠికా భాగంలో శ్రీమాన్ సి.ఆర్. శ్రీనివాసయ్యంగారు గోమఠం శ్రీనివాసాచారిగారి జీవితచరిత్రమరమరమి తెలియపర్చారు. తనిద్వారా తెలిసినవిషయాలనూ వేదం వెంకటాచలమయ్యగారి పీఠికనూ అప్పారావుగారి డైరీలను ఆధారం చేసుకొని ఆచార్యులుగారి జీవితంలోని విషయాలపట్టికను తయారుచేశాను.

విషయం	సంవత్సరం	వయస్సు
జననం	1842	—
ఉపాధ్యాయవృత్తి	—	20 కావలి
పార్సీట్రూపువారి నాటకం చూడడం	1875-76	34
ఓరియంటల్ డ్రామాటిక్ కంపెనీ పెట్టడం	1876 కావలి	34
శాకుంతల ప్రదర్శన ఇండియన్ గారిక్ బిరుదు	1880	38
విజయనగరం ఆస్థానంలో చేరడం	1880	38
విజయనగరంలో నాటక ప్రదర్శన	8-11-1889	47
	గురజాడ డైరీఉంది	
అప్పారావుగారి డైరీలో మొదటిసారి ప్రస్తావన	1895	53
అప్పారావుగారి కన్యాశుల్కం ప్రథమ ప్రచురణ	1896	54
ఆనంద గజపతి మరణం	1897	55
ఆచార్యులవారి ఆఖరి నాటకం	1897	55
అప్పారావుగారి డైరీలో ఆఖరి ప్రస్తావన	1898	56
అప్పారావుగారి కన్యాశుల్కం ద్వితీయ ప్రచురణ పీఠిక	1909	67
ఆచార్యులవారి కమలాపహరణం రచన	1922	80

పెపట్టకవల్ల అప్పారావుగారికి వినమీటట కొన్ని విషయాల

రాయలసీమ శాసన సభ్యుల సమావేశం

త్వరలో కర్నూలులో ఏర్పాటు చేయాలని సంకల్పం

కర్నూలు, ఏప్రిల్ 8: రాయలసీమ అభివృద్ధికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చ వలసిన ప్రాజెక్టులను తదితర కార్యక్రమాలను, గౌ॥ ప్రభుత్వానికి ప్లానింగు కమీషనకు సూచించేనిమిత్తం, కర్నూలులో రాయలసీమ శాసన సభ్యుల సమావేశం జరుగబోతున్నది ఏ తేదీన జరిగేది యింకా వెల్లడి కాలేదు.

ఈ సమావేశాన్ని యేర్పాటు చేస్తున్న పెద్దలు శ్రీయుతులు మహబూబ్ అలీఖాన్ ఎం ఎల్. ఎ, ఎల్. కె. లింగం ఎం ఎల్ ఎ. ఎస్ వరదింహారెడ్డి (కర్నూలు చైర్మన్) కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి డి వెంకటరత్నం, కర్నూలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు కొసుల చిన్న అమ్మయ్య, కార్యదర్శి ఎన్. ఎస్ గుప్త, ఎస్ రామలింగయ్య (ఎ. పి. సి. సి. సభ్యుడు) గారలు యీ విషయ ప్రకటన చేశారు.

రాయలసీమలో, ద్వితీయ పంచవర్ష ప్రణాళి లో నిర్మించ వలసిందిగా ఒక్క కొత్త రైలు మార్గాన్నైనా, ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగు కమీషనకు గాని, రైల్వే మంత్రిత్వశాఖకు గాని శిఫార్సు చేయకపోవడం కోస్తా నీయం. అభివృద్ధి లేకుండా వెనుకబడి ఉన్న, సరిగా అభివృద్ధి కాకుండా ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక అవకాశం యిచ్చి, అభివృద్ధిలోకి తేవడమన్నది పానింగులో మూల సూత్రాలు. ఆంధ్ర ప్రభుత్వం యీ విధంగా రాయలసీమను నిర్లక్ష్యంచేయడం, ప్లానింగు మూల సూత్రాలకు విరుద్ధం.

ఆంధ్ర ప్రభుత్వం, తాము ప్లానింగు కమీషనకు పంపదలచిన శిఫార్సులను కూర్చు చేసుకొని, రాయలసీమలో కొత్తరైలు మార్గానికి ప్రాధాన్యం యివ్వాలని, ఆ విధంగా వెనుకబడిన ప్రాంతానికి న్యాయం కల్గించాలని కోరుతున్నాము

ఇక ఇరిగేషన్ స్కీముల విషయంలో గూడా, ఆంధ్ర ప్రభుత్వం [illegible] యిలాగే ఉన్నది. సిద్ధేశ్వరం. [illegible] ప్రాకేటులకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చించుటకు ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయాలన్నింటిని యిటు [illegible] దృష్టికి తెచ్చి వెళ్ళజెప్పడానికి [illegible] ఉన్నదని భావిస్తున్నాము. కనుక, రాయలసీమనుండి [illegible] సభ్యులను, కర్నూలులో [illegible] సమావేశానికి, లేదీ తిరువారి ప్రకటనలు, మున్సిపాలిటీల అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు [illegible] రాయలసీమ సభ్యులు, రాయలసీమ జిల్లాల కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, తదితర ప్రత్యేకాహ్వానితులు తమ తమ ప్రాంతాలలో, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన స్కీముల జాబితా సేకరించి, కర్నూలు సమావేశం ఎదుట పెట్టవలెనని కోరుతున్నాము.

అల్పసంఖ్యాకుల పరిస్థితి

త్వరలో ఇండియా పాక్ మంత్రుల పర్యటన

కరాచీ, ఏప్రిల్ 7: తూర్పు పశ్చిమ బెంగాలులోను, త్రిపురాలోనూ అల్పసంఖ్యాకుల పరిస్థితిని తెలుసుకోడానికిగాను భారతప్రభుత్వ వైదేశికశాఖ డిప్యూటిమంత్రి శ్రీచాందా, పాకిస్థాన్ మైనారిటీలమంత్రి గయాజుద్దీన్ పఠాన్లు కలిసి త్వరలో ఆ ప్రాంతాలలో పర్యటిస్తారు

ఈ పర్యటన ఏప్రిల్ 12 నుండి 23 వరకు జరగాలని పాకిస్థాన్ సూచించింది ఇండియా ప్రభుత్వ సమాధానం ఒకటి రెండు రోజులలో అందుతుందని అనుకుంటున్నారు. భారతప్రభుత్వ న్యాయశాఖమంత్రి శ్రీ విశ్వాస్ ఈ పర్యటనలో పాల్గొంటారని మొదట అనుకున్నారు కాని ఆరోగ్యం సరిగా లేకపోవడంవల్ల ఆయన ఈ పర్యటనకు యియ్యకొనలేదు.

ఇప్పుడు కరాచీలోవున్న భారతప్రభుత్వ పునరుద్ధరణ శాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా పాకిస్థాన్ మైనారిటీలశాఖలమంత్రి గయాజుద్దీన్ గారిని కలుసుకుని మాట్లాడారు.

కొర్రపాడు గ్రామంలో అదనపు పోలీసులు

కర్నూలు, ఏప్రిల్ 8. కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా కొర్రపాడు గ్రామంలో 1955 ఏప్రిల్ 15 వ తేదీ నుంచి ఆరు నెలలపాటు అదనంగా కొంతమంది పోలీసులను ప్రభుత్వం నియమించింది ఆ గ్రామంలో పరిస్థితులు ప్రశాంతంగా లే పోవడంవల్ల మామూలుగా వుంటే పోలీసులకొక అదనంగా కొంతమందిని పోలీసులను నియమించి ప్రభుత్వం యీ ఉత్తరువుల నిచ్చింది

ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో డిగ్రీకోర్సు

కళాశాలల అధ్యాపకుల సమాంశంలో అభ్యర్థన

అధ్యాపకుల స్థితిగతుల అభివృద్ధికి సూచనలు

విజయవాడ, ఏప్రిల్ 6: మాధ్యమిక విద్యాసంఘం సిలబస్సుల గురించి, మూడేండ్లు డిగ్రీకోర్సు గురించి ఉత్తర హిందూ దేశపు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులు సమావేశంలో యిటీవల గావించబడిన తీర్మానాలకు వార్షం ప్రకటిస్తూ యీ డిగ్రీకోర్సును నెమ్మదిగాను, జాగ్రతగాను, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోకూడా అమలు జరపాలని యీ నెల 2, 3, తేదీలలో వరప్రసాదరావుపేటలో జరిగిన కళాశాలల అధ్యాపకుల 10 వ వార్షిక సమావేశంలో విజ్ఞప్తి చేశారు. కళాశాల అధ్యాపకుల పిల్లలకు వుచిత కళాశాల విద్యా సౌకర్యాలు కలిగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరో తీర్మానం గావించారు.

సమావేశంలో సుమారు 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ బి. రంగనాయకులు గారు సభికులకు స్వాగతమిచ్చారు. శ్రీ యస్. గోవిందరాజులునాయుడుగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ మాధ్యమిక విద్యావిధాన సత్వర పునఃపరిశీలన మూడేండ్లు డిగ్రీ కోర్సు ప్రారంభించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. ప్రస్తుతం హైస్కూళ్ళలో 7 వ ఫారం కూడ ప్రారంభిస్తే విద్యార్థులకు ఎంతో వుపయోగం వుండగలదని అన్నారు. మూడేండ్ల డిగ్రీకోర్సువలన విద్యార్థులు మరింత విజ్ఞానం సంపాదించగలరని, వికాల దృక్పథం అలవర్చుకోగలరనీ, జీవిత పరిపాలనాబాధ్యత వహించుటకు వుత్తమ పౌరులుగా రూపొందగలరనీ చెప్పారు. ప్రస్తుత కళాశాలల అధ్యాపకుల వుద్యోగనిబంధనలు, జీతాల స్కేళ్లు హెచ్చింపు అవశ్యకత తెలిపారు. జీతాలస్కేళ్లు గరిష్ఠ పరిమితులు యిప్పటికంటె ఎక్కువ వుండాలన్నారు.

[అధ్యక్షోపన్యాసం యిదివరకే ప్రచురింపబడినది.]

తీర్మానాలు

అనుబంధ కళాశాలల అధ్యాపకులు వ్యక్తిగత కృషిద్వారా రిసెర్చిడిగ్రీలు పొందు అవకాశాన్ని విశ్వవిద్యాలయాధికారులు కల్పించాలనీ, అధ్యాపకులకు సెనేట్ లో ప్రాతినిధ్యం యివ్వాలనీ, న్యాయాను డైరెక్టరుకు హెడ్‌షిప్ అలవెన్సు యివ్వాలని కళాశాలల నిర్వాహకులకు ఆదేశమివ్వాలనీ, అర్హులైన లైబ్రేరియన్లకు (పట్టభృదులు) సిఫార్సు చేసిన జీతాల స్కేళ్లు అమలుపరచాలనీ, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ బిల్లును పునఃపరిశీలించి జీతాలస్కేళ్లు, వుద్యోగ నిబంధనలు సవరించాలని పార్లమెంటు సభ్యులను. ఉభయసభల సెలెక్ కమిటీ వారిని కోరాలనీ తీర్మానాలు గావించారు. అధ్యాపకులు పదవీవిరమణ చేసే వయస్సు 60 సంవత్సరాలుగ నిర్ణయించాలని సిండికేటుకు సిఫార్సు చేయాలని 65 పెంచే అవకాశం కల్పించబడాలని సూచించారు: మూడేండ్లు డిగ్రీకోర్సు ప్రారంభించే పక్షంలో భాషాయం చేయబడిన డిగ్రీ సర్టిఫికెట్లు, ట్యూటర్లను కళాశాలల్లోనే వుంచాలనీ డిగ్రీ తరగతులు నిర్వహించుటకు అవకాశమివ్వాలనీ కోరారు.

నూతన కార్యవర్గం

వి ద ప 1955-56 సంవత్సరానికి దిగువ కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షులు—శ్రీ బి. గోవిందరావు, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి-శ్రీ పి. మాధవశర్మ, ప్రధాన కార్యదర్శి-శ్రీ పి. సుబ్బారావు, సభ్యులు-శ్రీయుతులు సి. బాలకృష్ణశాస్త్రి, వై. యస్. ఆర్. చంద్రం, పి. బసవయ్య, ఎ. పాపారావు, యస్. కైలాసం, యస్. ఇజాక్, జి. సాంబశివరావు. డి. ఉపేంద్రరావు, యం. పట్టాభిరామిరెడ్డి, కే. ఆర్. కృష్ణారావు, డి. సత్యనారాయణ, టి. గోపాలకృష్ణరావు, యాకూబ్ ఖాన్ గారు

కళాశాలల అధ్యాపకుల సంఘానికి ఆంధ్ర విశ్వకళాపరిషత్తు చిహ్నమును బోలినరీతిగ, పతాకమును ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. పార్లమెంటు సభ్యులకు, ఉభయసభల సెలెక్ కమిటీకి సమర్పించే నిమిత్తం ఒక విజ్ఞప్తిని రూపొందించారు.

న్యూస్ ఏజెన్సీలకు ప్రభుత్వ చందాలు

రాజ్యసభలో శ్రీ కేస్కర్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: వార్తా సంస్థలకు జలిండిగూ రేడియో ప్రసారం చెల్లించే రేటును వార్తా ప్రతికలు చెలించే రేటుతో పోల్చకూడదు. లైసెన్సుల ప్రాతిపదికపై చెలింపులు జరుపుచున్నవి. నిర్ణీతమైన అంచల పద్ధతిని (స్లాబ్ సిస్టము) వద్దని సమర్థించి జరుగుతున్నది. ఇతర దేశాలలో గూడా ఈ పద్ధతినే అనుసరిస్తున్నారు' అని సమాచార, ప్రసార శాఖమంత్రి డా॥ కేస్కరు ఈ వేళ రాజ్యసభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలిపారు.

యు. పి. ఐ. వారికంటె పి. టి. ఐ. వారికి యెక్కువ అభినందనం చూపుతున్నారా? అని అడిగా యు. పి. ఐ. కంటె పి. టి. ఐ. యెక్కువ భారీ ఎత్తున వార్తలు పంపుతున్నది. పి. టి. ఐ. కు యెక్కువ రేటు చెలించడానికి యిదికారణము విచక్షణ యేమీ లేదు' అని డా॥ కేస్కారు సమాధానమిచ్చారు.

ఏ. ఐ. ఆర్. వారా ప్రసారాన్ని అభివృద్ధి చేయడానికి తీసుకున్న చర్యలకు సంబంధించి ప్రస్తావిస్తూ లోన్, నాగపూరు, మద్రాసు, బొంబాయి, కలకత్తా నేపథ్యముల నుండి వార్తా ప్రకటనలను బ్రాడ్‌కాస్టు చేస్తున్నారు. ప్రాంతీయ వార్తా ప్రకటనల పద్ధతిని యితర స్టేషన్లకు గూడా విస్తరించ వలసి యున్నవి. వార్తా సంస్థల సహయంతో ప్రాంతీయ వార్తల సేకరణకు యేర్పాట్లు చేస్తున్నాము. బాగా వార్తలను చక్కగా ప్రసారం చేయడానికి గూడా యేర్పాట్లు చేస్తున్నాము. బాగా వార్తలను ప్రసారం చేయడానికి ఢిల్లీలో 2 కిలోవాట్ల ట్రాన్సిమిటర్లను గూడా స్థాపించ నిశ్చయించామని అని డా॥ కేస్కర్ తెలిపారు.

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ పరిపాలన

ఈశాన్య సరిహద్దు ఏజన్సీని పరిపాలనమును అసామ్ ప్రభుత్వానికి మార్చే ఉద్దేశం గాని, దాన్ని స్వతంత్ర రాష్ట్రంగా గాని చేసే ఉద్దేశ్యం లేదని ప్రధాని నెహ్రూ సభివారికి తెలిపారు

ఇటీవ విషయాలపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం చేసే సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా విచారిస్తుందని ప్రధాని అన్నారు.

తుంగభద్ర ఆనకట్ట డాక్యుమెంటరీ

బొంబాయి, ఏప్రిల్ 7: దక్షిణాది పథమునందలి పెద్ద రాతి ఆనకట్టలలోనూ, రిజర్వాయర్లలోనూ ఒకటయిన తుంగభద్రాడాముపై శ్రీ లిట్ల్ శాఖ తియారుచేసిన డాక్యుమెంటరీని ఏప్రిల్ 8 వ తేదీన విడుదల చేస్తారు. ఈ నిర్మాణములో పాల్గొన్న వారందరూ వివిధరాష్ట్రాలనుండి వచ్చిన భారతీయులే. అంతర్రాష్ట్ర సహకారంలో యిది అపూర్వమైన ప్రయోగము. అనావృష్టిబాధకు గురిఅవుతున్న అనంతపూరు, కడప, కర్నూలు జిల్లాలకు, హైదరాబాదురాష్ట్రమునందలి రాయ్‌చూరుజిల్లాకు, మైసూరులోని బళ్లారి పంటజిల్లాలకు ఈ సర్వార్థ సాధక ప్రాజెక్టు వరప్రసాదంగావుంటుంది.

సమాజ న్యాయసిద్ధాంతం దృష్టిలో పెట్టుకోవాలి

హోంశాఖ పద్దుపై చర్చకు లోక్‌సభలో (శ్రీ) పంత్ సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: ప్రభుత్వోద్యోగులు, కార్యనిర్వాహక వర్గంవారు, సుప్రీంకోర్టు హైకోర్టుల న్యాయమూర్తులు కానీ, సమాజ న్యాయాన్ని సాధించే విధాన సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని పనిచేసినట్లయితే, అంతా బాగా జరుగుతుందని, దేశం అభివృద్ధి చెందడం త్వరగా కొనసాగుతుందని హోంమంత్రి పండిత పంత్ నేడు లోక్‌సభలో తిమళాఖ తాలూకు బడ్జెట్ ఎద్దులనుగూర్చి జరిగిన చర్చకు సమాధానంఇస్తూ ఉద్ఘాటించారు.

ఈపద్దుల మొత్తం 15 కోట్ల రూపాయలకు పైగా వుంది. పథివారు హోంమంత్రి సమాధానాన్ని విన్న అనంతరం అన్నీ కోతతీర్మానాలను ఓడించి పద్దులను ఆమోదించారు.

ఈచర్చకు సమాధానంఇస్తూ పండిత పంత్ మనం సర్వ శ్రేయోరాజ్యం కోసం పనిచేయవలసివుంది. సమానత్వాన్ని స్థాపించవలసివుంది. ఇందులో ఉద్యోగుల బాధ్యత అపరిమితం అయినట్టిది; వారు మనతో కలిసి పని చెయ్యాలి. అపనిని వారు సుహృద్భావంతో సేవ చేస్తారని ఆశిస్తున్నాను. మనం కలిసి కట్టుగా పడవ్వవలసివుంది; కలిసికట్టుగా వ్యవహరం చెయ్యవలసి వుంది అన్నారు.

ప్రభుత్వోద్యోగం వ్యవహారాన్ని తాపార్టీలకు అతీతమైన చిత్తంతో పరిశీలన చేయవలసివున్నదనీ ఉద్యోగులు ప్రజలతో బిక్యతను భిజించాలని, ప్రజలమధ్య, తమ మధ్య కృతిమాలైన యవనికలను వీరు ప్రేళ్ళాడదీయడం తగదని గూడా హోంమంత్రి వివేదించేరు.

ఒక సందర్భంలో హోంమంత్రి మణిపూర్ లో పి. ఎస్. పి. సత్యాగ్రహాన్ని గురించి మాట్లాడారు. అప్పుడుచాలా అడ్డుప్రశ్నలు వచ్చాయి పండిత్ పంత్ ఈ సత్యాగ్రహం అహింసాత్మకమైందికాదని, అనేక ప్రజాస్వామ్య సూత్రాలకుగూడా తగినట్లుగా లేదని అన్నారు. అప్పుడు పెజంట్సు వర్కర్సుపార్టీ శ్రీ మారెప్ "గాంధీ చిరంజీవి అగుగాక" అంటూ కేకలు వేశారు. దానికి హోంమంత్రి ఘాటుగా సమాధానం ఇచ్చారు, మహాత్మాగాంధీ "నిజమైన స్నేహితులకు" సత్యాగ్రహాన్ని గూర్చి గాంధీజీ అన్న మాటలను వివరించి, చేతగాని, అడ్డుదిడ్డం అందోళనలను మహాత్మాగాంధీ ఎటా దురాగ్రహాలక్రింద అభివర్ణించాడో వివరించేశారు. దురాగ్రహం ఎన్నడూ సత్యాగ్రహంకాదు' అని పండిత్ పంత్ వివరించేశారు.

అయితే హోంమంత్రి మణిపూరీలకు ఏమి సలహా ఇస్తారు. వాళ్లు తమకు శాసనసభ కావాలంటున్నారు అని శ్రీమతి రేణుచక్రవర్తి ప్రశ్నించారు ఆమెకు సమాధానం ఇస్తూ పండిత్ పంతు ప్రభుత్వంవారి సలహా ఏమిటో వివరించారు. రాష్ట్ర పునర్విభజన సంఘంవారి నివేదికి వచ్చేదాకా మణిపూరీలు తాళాలి అన్నారు. అటా వారు తత్తేల్లు శ్రీమతి రేణుచక్రవర్తి దూషణం భావ్యం అని గూడా ఆయన బదులు చెప్పారు.

చర్చలో ఒక సందర్భంలో డిప్యూటి హోంమంత్రి శ్రీ దాతార్ కల్పించుకొని ప్రభుత్వంవారు తమక్రింది ఉద్యోగులకు పేలు చెయ్యాలని ఆశిస్తున్నట్లు వ్యక్తం చేశారు. వెనకబడివున్న తిరగతులవారి విషయమై మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంవారు వెనకబడితిరగతుల స్థితిగతుల పరిశీలనసంఘంవారి నివేదికను పరిశీలిస్తున్నారని, ఈని వెనకలోకొన్ని కొన్ని అంశాలను అమలుపరచడానికి ప్రభుత్వంవారు తగినప్రయత్నం చేస్తారని వివరించారు. త్రివురావిషయంలో రాష్ట్ర పునర్విభజనసంఘం నివేదిక అందిన అనంతరం ఆలోచనలు జరుగుతాయని, ఇక్కడ, అండమాన్, నికోబార్ దీవుల్లోను తూర్పు పాకిస్థాన్ నుంచి వచ్చిన కొందరికి కుటుంబాలకు పునరావాసం కల్పించాలని ఆలోచిస్తున్నామని శ్రీ దాతార్ తెలియజేశారు.

ఈచర్చలో పాల్గొన్న శ్రీ రూప్ నారాయణ్ సింగ్ ఉత్తరప్రదేశ్ నుంచి బొంబాయికి వచ్చివున్న "భియ్యా"లనే తెగవారికి ప్రభుత్వంవారు సహాయము చెయ్యాలని శ్రీ రాజ్ భోజ్ నిమ్న జాతుల స్థితిగతులను బాగుచెయ్యాలని శ్రీ సి. ఆర్. బసప్ప భాషావాదాన్ని ప్రభుత్వంవారు సమర్థించి కర్ణాటకరాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలని శ్రీ కుషి రాం శర్మ రామ్ శ్రీలలో మంత్రుల ఎన్నిక బాగా జరగడం లేదని, మాట్లాడారు. శ్రీ పి. టి. తానుపిళ్లే (మద్రాసు) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య జీతాల్లో ఉంటున్న తేడాను తొలగించాలని సూచించారు. కమ్యూనిస్టు శ్రీపుష్పాన్ జు మణిపూరు విషయం ప్రస్తావించారు. శ్రీ దుర్గాచరణ చెటర్జీ ఐ. ఏ. ఎస్., ఐ. పి. ఎస్. ఉద్యోగులు సమర్థంగా పని చేయడం లేదని ఫిర్యాదు చేశారు.

ఈచర్చకు సమాధానం యిస్తూ హోంమంత్రి పండిత పంతు ఇప్పుడు దేశంలో ప్రజలకు, మంత్రులకు, ఉద్యోగులకు ఎటువంటి తేడాలు గాని, భేదాలు గాని వుండటం తగదన్నారు. మనం యిప్పుడు అతి చైతన్యవంతమైన సమయంలో వున్నాం. ఇప్పుడు ఈపార్లమెంటు దేశంలో సోషలిస్టు పద్ధతి సమాజ వ్యవస్థను నిర్మించవలసిందిగా కోరుతున్నది. అందుకు ప్రభుత్వము, ప్రభుత్వోద్యోగులు గట్టిగా పనిచేసి, పార్లమెంటు ఆదేశాలను పాలించవలసి వుంది అన్నారు.

చర్చలో సభ్యులు కొందరు పేర్కొన్న అంశాలకు మాటగా ప్రత్యుత్తరం ఇస్తూ పోలీసు వ్యవస్థను సంస్కరించరాదని, అది అంతా ఋజువుగా వున్నదని తాను అనడంలేదని హోంమంత్రి వివరించేశారు. ఈ పద్ధతిలో కొన్ని దోషాలు వున్నాయి; కొన్ని లోపాలు వున్నాయి. ఇందులో పోలీసులుపాలు కొంతి వుంది. మంత్రులు, మంత్రులుకాని వారిపాలు కొంతి వుంది. అందుచేత మనం అందర్ని సంస్కరించడానికి ప్రయత్నించేసి, జనానికి తిలవంచుకోవలసిన అవసరం లేకుండా చెయ్యాలి. అందుకు అనువైన స్థితిగతులను పృషించాలి.

ప్రభుత్వోద్యోగులలో మూడో డిండిజన్ సుమారుగా కష్ట సుఖాలను గురించి శ్రీమతికృష్ణానీ కొంతి మాటలాడారు. ఆ ఉద్యోగులకు భత్యంలో సహా 110 రూపాయిలు నెలకు ముట్టుతోంది. (అరంభి జీతం 55 రూపాయలు) ఇది సిద్ధి జీతం అని వారు అభిప్రాయం కాదు. అందుకు శ్రీమతి కృష్ణానీ ప్రసంగాన్ని ప్రభుత్వంముందు వుంచదలచుకుంటున్నాను అని ఆయన సభివారికి తెలియజేశారు.

మణిపూర్ వ్యవహారాన్ని గూర్చి ఆయన ఇట్లా అన్నారు: 1951-52లో ప్రభుత్వం మణిపూర్ లో సలహా సంఘాన్నేర్పరచి, శాసనసభకు ఏర్పాటు చేయడానికి తగ్గట్టు నిర్ణయించింది. అది అట్లా వుండగా ఇప్పుడు దాన్ని అధఃకరించ వలసిందిగా కోరడం వృథా ప్రయాసే అవుతుంది. ఈ మధ్య అక్కడ పి. ఎస్. పి. వారు ఒకఆందోళన లేవదీశారు. అది ఇప్పుడుగూడా నడుస్తున్నది. ఎన్నికల సమయంలో మణిపూర్ను అప్పాంలో చేర్చాలంటూ ప్రచారంచేసిన ఈ పి.ఎస్.పి. వారు ఇప్పుడు ఈ ఆందోళన లేవదీశారు. దీనికి సత్యాగ్రహం అంటూ పేరు పెట్టారు. అది అందరికీ అలుపయిపోయింది. అయితే తిరువాన్కూర్-కొచ్చిన్‌లో ఈ పి. ఎస్. పి. అధికారంలో వుండగా, అక్కడ కొంతమంది తమిళనాడ్‌లో కలినిపోతామంటే, ఈ పి. ఎస్. పి. వారు లాఠీచార్జీలు, తుపాకి కాల్పులు జరిపించారు. ఇవన్నీ చేసి మణిపూర్ వంటి ప్రాంతంలో, బర్మా, పాకిస్థాన్‌లతో సామ్య సరిహద్దువున్న ప్రాంతంలో మొదలు పెట్టారు సత్యాగ్రహం. మొదట అది తిగిన ప్రదేశం కాదన్న ఆలోచనగూడా లేకపోయింది అన్నారు.

కొన్ని పంచాయతీలకు ఎన్నికలు

స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు ఉత్తరువు

కర్నూలు, ఏప్రిల్ 8 శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలోని 25 పంచాయతీలకు ఎన్నికలు జరిపించవలసినదిగా స్థానిక సంస్థలఉత్తర ప్రాంత (విజయవాడ) ఇన్‌స్పెక్టరు ఉత్తరువులిచ్చారు.

ఆ 25 పంచాయతీలూ ఇవి:

శ్రీకాకుళం జిల్లా:-ఏదుపురం, బూరవెల్లి పంచాయితీలు.

విశాఖపట్నం జిల్లా:-లక్కిడి, కొట్టమ్ పంచాయతీలు.

తూర్పుగోదావరి జిల్లా:-పేకి, కొందుకూరు, బొడసకుర్రు, కేశనపల్లి, మాసేపల్లి పంచాయితీలు.

పశ్చిమగోదావరి జిల్లా:-గోపేరు, సూర్యారావుపాలెం, పెడిపర్రు, ముగురు, నూరు, నాదకుంట్ల, మర్రూరు, జగన్నాథపురం, కొళ్ళచెరువు పంచాయతీలు.

కృష్ణాజిల్లా:-అరియూరు, గూడూరు, రిప్పగోట, చోరగుడి. చాగంటిపాడు, పొడంకి, పెనకపాడు, కొనుమోలు పంచాయతీలు.

అసియా సభ: జపాన్ ప్రతినిధి హెచ్చరిక

[1 వ పేజీ తరువాయి]

రద్దుచేయడం, గోవా పశ్చిమ ఇరియన్ మలయాలను వలసపాలననుండి విముక్తి చేయడం.

ఇండియా ఉద్దేశ

భారత ప్రతినిధివర్గ నాయకుడు డా॥ అనూప్ సింగ్ ఇండోనేసియా వ్యవహారంలో విదేశాల ప్రమేయం ఉండరాదని వాదించారు. యుద్ధవిరమణం ఒప్పందాన్ని ఉల్లంఘించడం గర్హ్యమన్నారు.

యుద్ధానికి లవలేశం అస్కారం ఉండరాదన్నారు. కొరియాగురించి మాట్లాడుతూ, తమ మాతృభూమిని తిరిగి ఐక్యం చేసుకోడానికి కొయారికులు కృషి చేయండి" అని ఉత్తర దక్షిణ కొరియా ప్రజలకు డా॥ అనూప్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రాచ్య వ్యవహారాలు

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో అరబ్ ప్రతినిధులు ప్రసంగిస్తూ మధ్యప్రాచ్య వ్యవహారాలలో విదేశీయులు జోక్యం చేజుకోవడాన్ని నిరసించారు. టర్కీ ఇరాక్ ఒప్పందాన్ని, ఖండించారు. ఇందులో బ్రిటన్ చేరడాన్ని ప్రస్తావించి బ్రిటన్ ఇరాక్ ల ఒప్పందంద్వారా రాబట్టలేకపోయిన దాన్ని, ఈ రకం ఒప్పందాలద్వారా సంఘాల ద్వారా రాబట్టుకోడానికి పశ్చిమరాజ్యాలు సిద్ధపడినవన్నవిషయం విదితమవుతున్నదనీ ఈరకం సైనికకూటాలు సామ్రాజ్యపాలనను ఉన్నకోట బలపరచడానికే, విముక్తదేశాలలో పునరుద్ధరించడానికే పేసిన పన్నాగాలేనని అరబ్ ప్రతినిధులు నిశితంగా విమర్శించారు.

పిరియాప్రతినిధి ప్రసంగిస్తూ, పశ్చిమరాజ్యాలు అరబ్ దేశాలకి చిన్న సైనిక సహాయం అంతా జాతీయ ఉద్యమాలను అణగత్రొక్కడానికి ఉపయోగించబడుతున్నదన్నారు. అరబ్ దేశాలపై పశ్చిమరాజ్యాలు చేయదలచిన పత్తిడికి ఇజ్రేలు టర్కీలు పనిముట్టులుగా తియారైనవనీ ఈరెండింటి ధోరణి, వైఖరీ సభివారు ఎదారించాలనీ అయనకోరారు. ఈజిప్టు లెబనాన్, ట్రాన్స్ జోర్డాన్ ప్రతినిధులు పిరియాప్రతినిధి భావాలతో ఏకీభవించారు.

పెకింగ్ పత్రికహర్షం

"పెకింగ్ డెయిలీ వర్కర్"పత్రిక ఇవాళ చైనా కార్మికులపేరిట ఆసియాదేశాల మహాసభ జరుగుతున్నందుకు హర్షం ప్రకటించింది. ఆసియాలోని 140 కోట్ల ప్రజలూ ఏకమై, పరిస్పరం సహాయం చేసుకు నెట్టయితే, అమెరికా ఆసియాలో సైనిక స్థావరాలు నెలకొల్పడానికి అవకాశం ఉండదని ఈపత్రిక వ్రాసింది.

ఈనెల 3 వ వారంలో మంత్రివర్గ విస్తరణ

మే నెలాఖరులో స్పీకరు ఎన్నిక

కర్నూలు, ఏప్రిల్ 7. ఈనెల మూడవవారంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని రాజకీయ అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

శాసనసభ స్పీకరు ఎన్నిక వచ్చే నెలాఖరుకు జరుగవచ్చునని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

పోర్చుగీస్ హింసాకాండ

గోవా ఉద్యమ కర్తలపై దౌర్జన్యం

సావంత్వాడి, ఏప్రిల్ 7: నిన్న మాపూకాలో సభ జరిగిన పండ్ల్ధంలో అరెస్టయిన శ్రీమతి సుధా జోషి, మొదలయిన జాతీయ కాంగ్రెస్ ప్రముఖ కార్యకర్తలను పోర్చుగీసు పోలీసులు చిత్రంచ వచ్చినట్లు కొట్టి దారుణంగా హింసించారట.

ఈ ఉదంతం గురించి పెడు చేరిన వార్తలు మాపి ఈ పోర్చుగీసు మనుషులు యెంతటి పరుత్వానికి ఒడిగట్టగలరో ఎంతటి క్రౌర్యానికి సిద్ధపడతారో తెలిసింది. పోలీసులు శ్రీమతి జోషి ప్రభృతులను, నిర్దాక్షిణ్యంగా కొట్టి గాయపరచారట. అంతే హింససున్నా శ్రీమతి జోషి చలించకుండా "క్విట్ గోవా", "జై గోమంతక్" అని నినాదాలు చేస్తునే ఉన్నదట వారితోపాటు ఒక 18 సంలో కుర్రవాడుకూడా నిన్న అరెస్టయినాడు. అతడికికూడా పోలీసులు ముందు పనుకలు లేకుండాకొట్టి హింసించారు.

నిన్న సభిజరిగిన మాపూకోలోనూ తత్పరిసర గ్రామాలలోను పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నవి. పోలీసులూ, సైనికులు కూడ 24 గంటలూ అక్కడ గస్తీతిరుగుతున్నారు. రాజధాని పాంజీంలో కూడ అహోరాత్రాలు గస్తీతిరుగుతున్నారు. పాంజీం, మార్గోవాలలో కూడా వేడు మరికొందరు అరెస్టయినట్లు తెలియవచ్చింది.

సావంత్వాడీసభ తీర్మానం

ఇవాళ సావంత్వాడీలో పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీమతి సుధాబాయ్ జోషి ప్రభృతులపట్ల గోవా అధికారులు ప్రదర్శిస్తున్న అమానుష వైఖరిని నిరసిస్తూ తీర్మానంచేశారు.

నాయకులకు తాఖీదులు

గోవాజాతీయ కాంగ్రెసు నాయకులైన పీటర్ అల్వరెస్, డా. గైతోండే, రామ్ కాకోడ్కర్ లను వెల్లాళ్ళలోగా గోవా సైనిక న్యాయస్థానంలో హాజరు కావలసిందని కోరుతూ ఇవాళ గోవా పత్రికలలో తాఖీదులు ప్రకటించబడ్డాయి. అయితే ఈముగ్గురిలోను డా॥ గైతోండే ఇప్పుడు పోర్చుగల్ లో నిర్బంధించబడుతున్నారు. పోర్చుగీసు వ్యతిరేక చర్యలు పాల్గొనినందుకు ఆయనకు ప్రవాసశిక్ష విధించి, అక్కడికి తీసుకుపోయారు.

నిన్న జరిగిన సభ

నిన్న మాపూకాలో జరిగిన జాతీయకాంగ్రెసు సభ చిత్రంగా జరిగిపోయింది. సభ జరగడానికి ముందే పైనికులూ, పోలీసులూ గస్తీతిరుగడం మొదలుపెట్టారు సభ జరుపరాదని నిర్ణయించబడినప్పటికీ వాళ్లు కాపలా ఉన్నారు. అనుకున్న సమయానికి ఆకాశంనుండి దిగినట్లుగా ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. వాళ్ళమధ్య శ్రీమతి జోషీ అవతరించింది.

పోలీసులు కలగచేసుకునేలోగానే, గబగబ పతాకం ఎగురవేయడం రెండు తీర్మానాలు చేయడం జరిగిపోయింది. పోలీసులు వచ్చేసరికి సభఅంతా చేరువలోనే ఉన్న మైదానంలోకి తరలిపోయింది. అక్కడ పోర్చుగీసు వ్యతిరేక నినాదాలు చేశారు. అంతలో పోలీసులు వచ్చి నాయకులనూ, కార్యకర్తల

కీ॥ శే॥ బుద్రరాజు వెంకటపతిరాజుగారు

కొండాయగూడెం రాజుగారు అని ప్రసిద్ధిగాంచిన వీరు 73 ఏట 28-3-55 రాత్రి 12-30 గంటలకు తమ నివాసం కాచిన్నాయపాలెం గ్రామంలో స్వగృహమందు కాలధర్మము నొందిరి. వీరు నిరాశ్రయ ప్రదాతలు. చాల ధర్మ కార్యములు చేసిరి. వీరు 1912 లో స్వస్థలమైన చిన్నాయపాలెం విడిచి సైజాంయిలా కాలూర్గపాడు తాలూకా కొండాయగూడెం గ్రామం జేరి స్వయం కృషి వల్ల అక్కడ అడవి ప్రదేశమును సాగులోనికి తెచ్చి మన ప్రాంతములనుండి వచ్చిన వందలాది కుటుంబముల కచట ఆధారము కల్పించి సేవ జేసిరి. రజాకార్, కమ్యూనిస్టు అలజడులలో ప్రజలకు రక్షణయు, ఆహారము కల్పించి ప్రభుత్వమునకు మిక్కిలి తోడ్పడినారు. ఏకపుత్రుని, యిరువురు కుమార్తెలను, భార్యను విడిచి దివంగతులైరి. వీరి ఆత్మకు శాంతి కలుగు గాక.

పున వైద్యుని రాక!

* విశాఖపట్టణం * కాకినాడ * రాజమండ్రి * విజయవాడ * మద్రాసు * హైద్రాబాదు

నగరముల పేరువు నినుసరించి,

కవిరాజ్ పండిత "దుర్గాది తిలిర్మ, వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నికల్ప" కనిపెట్టిన వారు ఇండియాలోని వైముఖ్యవట్నాల కు ప్రతినెల విచ్చేసెదరు. వారిని సంప్రదించు ప్రదేశాలు, గంటలు.

* విశాఖపట్టణం *

ప్రతినెల 9 మరి 2 నుండి 6 గంటలవరకు గ్రీన్ లాండ్రీ హోటలు. ఫోన్: 682.

* కాకినాడ *

ప్రతినెల 10-వ తేది రావుగారి ఎం. ఎల్. హోమ్. మెయిన్ రోడ్డు. ఫోన్: 88.

* రాజమండ్రి *

ప్రతినెల 11 తేది శాంతివిలాస్, ఫోన్. 22A.

* విజయవాడ-2 *

ప్రతినెల 12, 13 తేదీలు. వెల్కంహోటల్, మేనకబిల్డింగ్స్, గాంధీనగర్. ఫోన్. 286.

* మద్రాసు *

ప్రతినెల 14, 15. అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు. ఫోన్. 86923.

* హైద్రాబాదు *

ప్రతినెల 29 తేది, తాజ్ మహల్ హోటల్. కింగ్ కోఠీ రోడ్. ఫోన్: 5591.

ఉ॥ 7-30 నుండి మ॥ 12.30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7-30 వరకు వారిని కలుసుకొని సలహా పొందుడు.

కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్న కల్ప" వాడండి

నవరత్నము, ముత్యము, పగడము, పచ్చ గోమేధికము, నీలము, వీలమణి, వగైరా కొమ్మిది విలువగలరాళ్లు కలసినది. మీకు గల అన్ని రకములైన స్వల్ప వ్యాధులు, దీర్ఘ వ్యాధులు శీఘ్రతముగా పోవుటకు వాడండి.

ఢిల్లి, బెంగుళూరు, మైసూరు, కోయంబతూరు, మధుర, తిరుచినాపల్లి, సేలం, పాలమాట్ కాలికట్టు. ఎర్నాకులం, కొట్టయం, తిరువేంద్రం, తిరునల్వేలి అడ్రసులకు, వ్యాధి నిరయము నకు, లిటరేచరుకు వ్రాయండి ఉచితంగా పంపబడును.

The Manager NAVRATNA KALPA PHARMACY Jullurcur City, (India) Gram NAVRATNA Phone 40



భారత సేవక సమాజ ఆంధ్ర శాఖవారు నిర్వహిస్తున్న అలమూరు విద్యార్థి యువజన శిక్షణ శిబిరం. రామ్ కిషోర్ వరసింహారావు పట్టాభిరామయ్య గారు సమీక్షిస్తున్నారు



డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావుగారు అసెంబ్లీకి ఎన్నుకోబడిన సందర్భంలో వారి గౌరవార్థం రాజమండ్రి మున్సిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నతి పాఠశాలల ఉపాధ్యాయులు విందు చేశారు.



తూర్పుగోదావరిజిల్లా కోరుకొండ గ్రామంలో మార్చి ఆఖరువారంలో జరిగిన ఎన్. ఇ. ఎస్. వారి వ్యవసాయ పశుప్రదర్శనంలో ప్రథమ బహుమతి పొందిన 1½ సంవత్సరాల లేగదూడ.



తూర్పుగోదావరిజిల్లా కోరుకొండ గ్రామంలో మార్చి ఆఖరువారంలో జరిగిన ఎన్. ఇ. ఎస్. వారి వ్యవసాయ పశుప్రదర్శనంలో ప్రథమ బహుమతి పొందిన ముర్రా జాతిపోతు.

హైద్రాబాద్ జిల్లా బోర్డుల బిల్లు

అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, ఏప్రిల్ 7: హైదరాబాదు శాసనసభ నేడు హైదరాబాదు జిల్లాబోర్డుల బిల్లును ఆమోదించి చట్టం గావించింది. ఈ చట్టం మూలంగా ఇప్పటి నామినేటెడ్ బోర్డులు పోయి సంపూర్ణ ప్రజాస్వామిక బోర్డులు వస్తాయి.

ఈ మార్పిన చట్టంకింద జిల్లాబోర్డులకు ఎన్నికలు వచ్చే ఆగస్టులోపల పూర్తి అయేటట్లు భావింపబడుతున్నది.

ల్యాండు రెవిన్యూలో ప్రతి రూపాయికూ రెండణాల చొప్పున సెస్సు వసూలు చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది. దీనిని ప్రభుత్వం వసూలు చేసి బోర్డుల కిస్తుంది.

ఏ బోర్డయినా తన అధికారాన్ని దుర్వినియోగపరచిన పరిస్థితిలోనూ, బోర్డు పరిపాలన సవ్యంగా కొనసాగని పరిస్థితి ఏర్పడిన సందర్భంలోనూ అట్టి బోర్డును రద్దుచేయడానికి గాని, పునర్నిర్మాణం చేయడానికి గాని ప్రభుత్వానికి అధికారముంటుంది.

ఒక్కొక్క బోర్డులోనూ కనీసం 15 మందికి తగ్గకుండా నూ, 48 మందికి మించకుండా నూ సభ్యులుంటారు.

ఈ బిల్లుకు సౌజన్యం వహించి నిర్వహించుకొని వచ్చిన స్థానిక స్వపరిపాలన మంత్రి గోపాలరావు ఎక్బోటే గారు ఈ సందర్భంలో మాట్లాడుతూ, యీ శాసనం ప్రజాస్వామిక సంస్థల పురోగమనంలో ఒక ప్రధాన ఘటమనీ, ఈ జిల్లాబోర్డులు సవ్యంగా సాగడానికి ఎట్టి అరమరలూ పెట్టకోకుండా రాజకీయ పార్టీలన్నీ అధికారులతో సహకరించాలనీ కోరారు.

శాసనసభ్యులకు అర్హత

సౌరాష్ట్ర స్పీకరు సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 7: శాసన సభ్యులకు కనీస పు విద్యాయోగ్యత ఒకటి ఉండవలెనంటూ సౌరాష్ట్ర శాసనసభ స్పీకరు శ్రీ మగన్లాల్ జోషీ ఇవాళ యు. పి. ఐ. విలేఖరితో గోష్ఠిలో వాడించారు. జోషీగారు వివిధ రాష్ట్ర శాసనసభలనూ పరిశీలించుకొంటూ ఇక్కడికి వచ్చారు.

ఒక కనీసపు విద్యాయోగ్యత గల వారికి పార్టీ టికెట్లు ఇవ్వడానికి రాజకీయపార్టీలు తమంతటతామే ఒక విధాయకం ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.

సభలకుమాత్రం హాజరవుతూ సభా వ్యవహారాలలో జోక్యం కల్పించుకోజాలని పరిస్థితి యిందువల్ల తప్పిపోతుందన్నారు. వీలయినంతవరకూ సభ్యులు శాసనసభా వ్యవహారాలలో జాతీయ భావ వాడకానికి అలవాటుపడిపోవాలని అన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి సంఘం

బందరులో యేర్పాటు

బందరు, ఏప్రిల్ 6: ఆంధ్రలో ప్రస్తుతం ఉన్న కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలను శాస్త్రీయ పద్ధతులలో అభివృద్ధి కావించడానికి కొత్తగా ఏర్పాటు చేయబడడానికి ఇక్కడ ఒక సంఘం యేర్పాటయింది. రాళ్ళపల్లి అచ్యుతి రామయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో యీ సంఘాన్ని యేర్పాటు చేసి ప్రసుతం రాష్ట్రంలో కుటీర పరిశ్రమలూ, చిన్న పరిశ్రమలను నడుపుతున్న వారిని కలుసుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సంప్రదించి యీ సంఘంలో వారిని సభ్యులుగా చేర్పించాలని తీర్మానించారు.

ఈ సంఘానికి రాళ్ళపల్లి అచ్యుతి రామయ్యగారు అధ్యక్షులుగానూ, డా. జె. జె. రావు, పి. వి. సుబ్బారావు గారలు కార్యదర్శులుగానూ తాత్కాలికంగా నియుక్తులయినారు. వీరు ఈ సంఘాన్ని రిజిస్టరు చేయించి, రాష్ట్రంలో ఆయా పరిశ్రమల పురోభివృద్ధికి సేవ చేసి, వాటికి కావలసిన ముడిపదార్థములను సప్లయి చేయించడానికి కృషి చేస్తారు.

మంత్రులతో గవర్నరు సమాలోచనలు

కర్నూలు, ఏప్రిల్ 7: ఆరోగ్య, స్థానికపాలనా కార్యదర్శి శ్రీ యస్. ఆర్. [illegible] తదితర విభాగాధిపతులు [illegible] కర్నూలు [illegible] శ్రీ పి. [illegible] గారు [illegible] మంత్రులు శ్రీ గోపాలరెడ్డి, సంజీవరెడ్డి, సుబ్బయ్య, నాగిశెట్టి గ్రామగారు గవర్నరుతో సంభాషించారు.

వివిధ శాఖల కార్యదర్శులతో శ్రీ పుల్లారెడ్డి చర్చలు

కర్నూలు, ఏప్రిల్ 7: స్థానిక పరిపాలనాశాఖ కార్యాలయాన్ని ప్రధాన సెక్రటేరియటు భవనానికి మార్చుటకు అనుసరించాల్సిన మార్గాలనుగురించి వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులతో కలసి యీ దినం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిగారు చర్చించారు.

చిత్తూరు జిల్లాలో గవర్నరు పర్యటన

కర్నూలు, ఏప్రిల్ 7: గవర్నరు శ్రీ త్రివేదీ, తమ సతీమణితోను, కార్యదర్శితోను కలసి చిత్తూరుజిల్లా పర్యటనకు బయలుదేరివెళ్లారు.



రైల్వేగేటు తెరవని కాపలామనిషికి నెహ్రూ ప్రశంస

చిర్లోడ్‌పూర్, ఏప్రిల్ 6: ఒక రైల్వేగేటు మనిషి, ప్రధాన మంత్రి కారు పోవలసివుండగా. "సిగ్నలు వాలింది గాబట్టి గేటును తియ్యను" అని, అధికారులు చెప్పినా, బెదిరించినా వినక తన కర్తవ్య ధర్మాన్ని సవ్యంగా పాలించాడు. అప్పుడు ప్రధాని నెహ్రూ అతడిని దగ్గరగా పిలిచి, "భళా! చక్కగా నువ్వు నీ ధర్మాన్ని పాలించావు నేను చాలా సంతోషించాను," అని మెచ్చుకున్నారు.

ప్రధాని నెహ్రూ తాను విడిది చేస్తున్న ఎదయపూర్ రాజాకొత్తభవనానికి పోవాలుండగా ఈ పని జరిగింది. ఆ భవనం ఈ గేటుకు అవల 100 గజాల దూరంలో వుంది. నెహ్రూ కొరుగేటుదగ్గరకు వచ్చిందిగాని గేటు మనిషి గేటు తెరవలేదు. అప్పుడు పోలీసు ఉద్యోగులు "అదేమి! ప్రధాన మంత్రి కారులో వేచివున్నారు. నీకు తెలియదా! గేటు చెంటనే తియ్యి" అని అట్టహాసించగా. "అప్పుడే సిగ్నలు ఇచ్చేశారు. గనుక నేను గేటుతియ్యను" అని అతడు సమాధానం ఇచ్చాడు.

గ్రామసీమలలో పరపతి సౌకర్యాల అభివృద్ధి

సహకార మంత్రి శ్రద్ధ: ఎక్కువ గ్రామీణ బ్యాంకులు స్థాపించాలని ఆలోచన

కర్నూలు, ఏప్రిల్ 7: గ్రామాలలో రైతులకు పరపతి సౌకర్యాలు ఎక్కువ చేయడానికి గాను మరికొన్ని గ్రామీణ బ్యాంకులు నెలకొల్పాలని, సహకార పరపతి వ్యవస్థను పూర్తిగా మార్చివేయాలని, పంటల విక్రయానికి, యింకా ఎక్కువ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని సహకారమంత్రి శ్రీ సంజీవయ్యగారు శ్రద్ధగా ఆలోచిస్తున్నారు.

రిజర్వు బ్యాంకువారి గ్రామీణ పరపతి నివేదిక రాకపూర్వమే యిదివరకే, పశ్చిమగోదావరి అన్నదేవర పేటలో ఒక గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేసి, యీ బ్యాంకుల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం యిదివరకే ముందంజ [illegible]

మంత్రిగారు అభిప్రాయ పడుతున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో సహకారోద్యమం బాగా పరిఢవిల్లగలదని, సంజీవయ్యగారు గట్టినమ్మకంతో ఉన్నారు. సహకారశాఖతో వారికి బాగా పరిచయం ఉన్నప్పటికీ, వాణిజ్య పన్నులు, రవాణా యీ రెండు శాఖలు వారికి కొత్తవే. ఈ రెండింటిలోలోతుపాతులను తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నారు.

రెవెన్యూబోరు సభ్యుడు శ్రీ ఎం. పి. పాయ్, రవాణాశాఖ కమీషనరు ఎస్. ఎ. అయ్యంగారు, నిన్న సంజీవయ్యగారిని కలుసుకొని, శాంతిసేవ సరిపాలనకు సంబంధించిన సమస్యల [illegible] చర్చించారు. ఆంధ్ర ప్రభుత్వ [illegible] పన్నుల శాఖమీద, [illegible] వస్తున్నది. [illegible] వారి సంఖ్య [illegible]

కాలెండర్ మార్పు

చాలాదేశాల వైముఖ్యం

న్యూయార్కు, ఏప్రిల్ 4: కాలెండర్ మార్పు విషయమై అభిప్రాయాలు తెలుపవలసిందని సమితి కోరినదానికి ఇంతవరకు జవాబిచ్చిన దేశాలలో చాలా భాగం మార్పుకు వైముఖ్యం చూపాయి. ఇందుకు అనుమతి సంబంధమైన కారణాలనే తెలిపాయి.

మార్చి, 28 వ తేదీవరకూ 19 దేశాలు అభిప్రాయాలు పంపాయి. వాటిని ఇవ్వాళ ప్రచురించారు.

భారతదేశం సంవత్సరంలోని పన్నెండు మాసాలలోనూ పనిచేసే రోజులు. ఆదివారాలూ సమాన సంఖ్యలో వుండాలనీ, ప్రతిసంవత్సరమూ రోజులు తేదీలు ఒకేవిధంగా వుండాలనీ, 365 వ రోజు అంతర్జాతీయ సెలవురోజుగా వుండి, ప్రపంచ సామరస్యానికి అంకితం కావాలనీ సూచించింది.

పాకిస్తాన్ శుక్రవారాలు రాక సహజ ధోరణి మారటం ముస్లిములకు అంగీకారం కాదంటూ మార్పుకి ప్రాతిపదికగా తెలిపింది.

బర్మా ప్రతి ఏడాదీ చివరరోజులూ, లీపు సంవత్సరంలో చివరి రెండు రోజులూ సూర్యవాదాలుగా విడిచి వేయటం వాదమతావలంబులకు అంగీకారం కాదన్నది. చాలా దేశాలు యిప్పటి జార్జియన్ కాలెండర్ తృప్తిగా పనిచేస్తోందన్నాయి.

[illegible] చేయడం బట్టి, ఢిల్లి సమావేశానికి ఆంధ్ర సహకారమంత్రి బహుశః [illegible] కాకపోవచ్చు. ఆంధ్రప్రభుత్వ కార్యదర్శి, సహకార [illegible] 14, 15